తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 24-05-2025 పేజీ :-18

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల

- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులు అందజేత
- 227 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులు
- నిబంధనల ప్రకారం లబ్దిదారులు నిరుపేదలే ఉండాలి
- అవకతవకలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన గ్రామస్తులు
- పంచాయతీ కార్యదర్శుల ద్వారా వివరాల ఆరా
- దసరాలోపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రవేశం
- రాష్ట్రంలో గత పదేళ్లలో ఏ బాగోగులు జరగలేదు

యాచారం, మే 23 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద 227 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు (ప్రొసీడింగులు) ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడుగా ఉండి పదేళ్ల బిఆర్ఎస్ పాలన తొలగించి

మిగతా 2లో



# జహీరాబాద్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం




అసెంబ్లీకి వచ్చి అనుభవాలను పంచుకోవాలని కేసీఆర్‌కు రేవంత్ విన్నపం

తాను ప్రజల కోసం పని చేస్తున్నానని వ్యాఖ్య

సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్న సీఎం

సంగారెడ్డి , మే 23, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి: జహీరాబాద్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ బహిరంగసభలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి

మిగతా 2లో

# మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త

- బసవేశ్వరుడు చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం అడుగులు
- బసవేశ్వరుడు సమాజంలో అణచివేతకు గురైన
- వారికి న్యాయం జరగాలని అందుకు వేదికగా అనుభవ మంటపాలు స్థాపించారు
- మెదక్ పేరు తలచుకుంటే ఇందిరాగాంధీ గారు గుర్తుకు వస్తారు.
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

2లో



# జాతీయ రహదారి పనులను పట్టణంలో వేగవంతం చేయాలి

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అసంపూర్తిగా డ్రైనేజీలు
- ప్రధాన రహదారి దుకాణాల్లోకి వర్షం తీరు
- కాలువలను శుభ్రం చేసి నీరు బయటికి వెళ్లేలా క్లియర్ చేయాలి
- అధికారులకు పట్టణ ప్రజలు సహకరించాలి
- పనులలో నిర్లక్ష్యం వహిస్తే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

17లో

# నాసిరకంగా మార్కెట్లో బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్

- మున్సిపల్ అధికారులు లేకుండానే పనులు చేస్తున్న వైనం
- ఇదేమని ప్రశ్నించగా మా కాంట్రాక్టర్ చెప్పిందే చేస్తామంటున్న వర్కర్లు
- ఏ అధికారులు లేకపోవడంతో ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంది
- కలెక్టర్ అటు వారిపై చర్యలు తీసుకోవాలి

2లో

# మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త

**సంగారెడ్డి , మే 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త అని,బసవేశ్వరుడు చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ ముందుకు సాగుతుందని, బసవేశ్వరుడు సమాజంలో అణచివేతకు గురైన వారికి న్యాయం జరగాలని అందుకు వేదికగా అనుభవ మంటపాలు స్థాపించారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జహీరాబాద్ ప్రాంతంలోని హుగ్గెల్లి చౌరస్తాలో నెలకొల్పిన మహాత్మ బసవేశ్వర విగ్రహాన్ని ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖలతో, జహీరాబాద్ ఎంపీ సురేష్ షడ్కర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహాత్మ బసవేశ్వర చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు . ఆయన స్త్రీ జనోద్ధరణ గురించి ఎంతో పాటు పడ్డారని , బసవేశ్వరుడు వర్ణాంత వర్ణాంతర వివాహము ప్రోత్సహించారని ముఖ్యమంత్రి అన్నారు . ఆయన చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ కు అండగా ఉన్న ప్రజలు మెదక్ జిల్లా ప్రజలు. మెదక్ జిల్లా అభివృద్ధి కి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రాధాన్యతకు తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాసిరకంగా మార్కెట్లో బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 23:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ నందు ప్రజల రాకపోకలకై లెఫ్ట్ రైట్ చిన్నపాటి బ్రిడ్జి నిర్మిస్తూ స్లోప్ చేస్తున్నారు.గత రెండు రోజుల క్రితం ఏఈ రాజశేఖర్ సస్పెండ్ కావడంతో అధికారులు కాంట్రాక్టర్ కుమ్మకై ఆడిందే ఆట పాడిందే పాటగా మున్సిపల్ అధికారులు లేకుండానే పనులు చేస్తూ ఒక బస్తా సిమెంటుకు 12 గంపలు ఇసుక 75% కంకరతో కూడిన దస్తును 14 గంపలు వేసి గ్రౌండ్ చేస్తు జెసిబితో తీసుకువెళ్లి నిర్మాణం చేస్తున్నారు.ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు విలేకరులు ఫోన్ చేయగా స్పందన రాలేదు. కొద్దిసేపటికి ఏమైందే ఏమో కానీ వర్క్ జరుగుతున్న చోటికి వచ్చి కారు నుంచే బూతు మాటలు చూస్తూ మీపని మీరు కానివ్వండి అన్నట్టు వెళ్లిపోయాడు.ఈ విషయం చూసిన ప్రజలు మున్సిపాలిటీ అధికారులు కాదని కనీసం కాంట్రాక్టర్ పని చేస్తున్న ఒక్క అధికారి లేకుండా ఇలా ఎలా పని చేస్తారంటూ మండపడుతున్నారు. ఇలాంటి అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఇంకా మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఉన్నత అధికారులు మమ్మల్ని ఏం చేస్తారులే అన్నట్టు ఉంది వీరి పనితనం. వీరందరిపై కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్నటువంటి ప్రజలు కోరుతున్నారు.





# జహీరాబాద్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం






(మొదటి పేజీ తరువాయి)

మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిదని ఆయన అన్నారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటామని తెలిపారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ గుర్తొచ్చిన ప్రతీసారి మెదక్‌ని తలుచుకుంటామని ఆయన వివరించారు. ఇందిరమ్మ తన చివరి రోజుల్లో మెదక్ ఎంపీగా కొనసాగారని గుర్తుచేశారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి పాలకులు అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు కేటాయించామని.. కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటున్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు కోసం ప్రధాని మోదీని ఎన్ని సార్లు అయిన కలుస్తామని స్పష్టం చేశారు. చెరువు మీద అలిగితే మనకే వాసన వస్తుందని అన్నారు. నేను మీ కోసం పని చేస్తా.. కష్టపడుతానన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిమ్జ్ అభివృద్ధి కుంటుపడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం, భూసేకరణను వేగవంతం చేశామని చెప్పుకొచ్చారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు ప్రారంభిస్తోందని చెప్పారు. నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి ఇండ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగించారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. %దీఎజుూ, దీణూ, చీ×ఫ్లీ%, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా మారుస్తాం." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 15 నెలల్లో తెలంగాణ కు 3 లక్షల కోట్ల పెట్టు బడుల్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. జహీరాబాద్ చెరుకు రైతులు సహకారం సంఘం గా ఏర్పడి ముందుకు వస్తే నిమ్జ్ లో స్థలం కేటాయించి చెరుకు కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందిస్తామని చెప్పారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. ప్రతిపక్షాలు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల

(మొదటి పేజీ తరువాయి)

పేద ప్రజల కోసం ప్రజా పాలన తేవాలని పిలుపునివ్వడంతో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. బిఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్ లను ఎరగా వేసి పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్క ఇళ్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. రాష్ట్రం విడిపోయిన పరవాలేదు తెలంగాణ ప్రాంత ప్రజలు బాగుపడాలన్న ఉద్దేశంతో రాష్ట్రం ఇస్తే 10 ఏళ్లలో అలాంటిదేమి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ పేదలకు అందుతు న్నాయని లబ్ధిదారులందరికీ పథకాలను ఒకేసారి వర్తింప చేయలేదని పథకాల లబ్ధి విడతలవారీగా వర్తింపజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని రాబోయే 2 నెలల్లో రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వనుందని స్పష్టం చేశారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నిబంధనల మేరకు నిరుపేదలకు కాకుండా ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉన్నవారికి ఇళు ్ళ మంజూరు అయితే వెంటనే అధికారులు నిరుపేదలకు మంజూరయ్యేలా వాటిని సవరించాలని అధికారుల్ని ఆదేశించారు. నిబంధన మేరకు అర్హులైన నిరుపేదల్ని ఎంపిక చేయాల్సి ఉండగా వారినే ఎంపిక చేశారా లేదా అనే విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసు కున్నారు. నిబంధనల ప్రకారం గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేయలేదని ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను గ్రామాల్లో ఏఏ ప్రాతిపదికన ఎంత మంది లబ్ధిదారుల్ని ఎంపిక చేశారో అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం కలిగి ఉండి అట్టడుగు వర్గాలకు చెందిన వికలాంగులు, ఒంటరి స్త్రీలు, వితంతువులు, ఇతర నిరుపేద వర్గాలకు చెందిన వారిని ఎంపిక చేయాలని లబ్ధిదారుల ఎంపిక జాబితాలో నిరుపేదలకు చెందిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇళ్ల ఎంపికలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని అనేక ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా మొదటి విడతలో పేదల్లో నిరుపేదల్ని ఎంపిక చేసి లబ్ధిదారుల వివరాలను సవరించాలని సూచించారు. మండలానికి 500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని ఇందులో లబ్ధిదారులంతా నిరుపేదలే అయ్యుండాలని సూచించారు. లబ్ధిదా రులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టకపోతే భవిష్యత్తులో వారికి ప్రభుత్వం ద్వారా ఏ సంక్షేమ పథకాలు వర్తించవన్నారు. దసరాలోపు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి తద్వారా ఇందిరమ్మ ఇళ్ల ప్రవేశాల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ, తహసిల్దార్ అయ్యప్ప, మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీఓ శ్రీలత, ఇతర అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సిహెచ్.భాస్కర్ చారి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు,సినీ మాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర్ చారి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రాజకీయ రంగంలో మరింతగా రాణించి ఉన్నత పదవులు అలంకరిం చాలని భాస్కర్ చారి ఆకాంక్షించారు.

## ఇంటినుండి బయటకు వెల్లిన వ్యక్తి అదృశ్యం ..

**సికింద్రాబాద్ /బోయినపల్లి .మే,23 (ప్రజా జ్యోతి ):** ఇంటినుండి బయటకు వెల్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది %ంఱ% కల్పనా తెలిపిన వివరాల ప్రకారం . ఓల్డ్ బోయినపల్లి %ంఎ% ఫంక్షన్ హాళ్ల వద్ద నివాసం ఉండే గూడూరు భిక్షపతి(32) రోజువారీ కూలీగా పనిచేస్తూ తల్లి కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు,అయితే గత కొంతకాలంగా అతను మద్యానికి బానిస కావడం జరిగింది, ఈ క్రమంలో మూడురోజుల క్రితం బాగా మద్యం సేవించినగూడూరు భిక్షపతి ఇంటినుడి బయటకు వెళ్లి తిరిగిరాలేదుదీంతో బంధువులను తెలిసినవారిని ఆరాతీసిన ఫలితం లేకుండా పోయింది దీంతో తల్లి యాదమ్మ శుక్రవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తపస్ ఉపాధ్యా సంఘం ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయ ఉత్సవ సంబరాలు అమరులైన జవాన్లకు ఘన నివాళి..

**కల్హేర్,23.మే. టప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పట్టణంలో బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నారాయణ ఖేడ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్‌లి విజయోత్సవ సంబరాలు చేస్తూ దేశ సైనికుల శక్తి సామర్థ్యాలను,ధైర్య సాహసాలను కీర్తిస్తూ.... వీరోచిత పోరాటం చేస్తూ అమరులైన జవాన్లకు మండలం లోని ఉపాధ్యాయులు అశ్రయ నైనాలతో నివాళులు అర్పించడం జరిగింది



## దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసిన కమలానగర్ ఆంధ్ర కేసరి నగర్ కాలనీవాసులు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజా జ్యోతి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలనగర్,ఆంధ్రకేసరి నగర్ పరిసర ప్రాంతాల కాలనీవాసులు తమ కాలనీ సమస్యల పరిష్కారం కోసం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తాము గత 40 సంవత్సరాలుగా అట్టి కాలనీల్లో వేల సంఖ్యలో ఇండ్లు కట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల ఒక ప్రైవేటు వ్యక్తి ఆర్.డీ.ఓ.కార్యాలయంలో అట్టి ప్రజలు నివసిస్తున్న స్థలాలు తనకు చెందినవి అని కేసు వేయడం జరిగింది.దానికి ఆర్.డి.ఓ. స్టేటస్ కో ఇవ్వడం జరిగింది.అట్టి విషయం కాలనీ వాసులకు తెలియడం జరిగింది. తమ యొక్క ఇంటి స్థలాల మీద మీరు ఎలా స్టేటస్ కో ఇస్తారు అని కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు ఆర్.డి.ఓ.దగ్గరకు వెళ్లి ప్రశ్నించడం జరిగిందని, అందుకు ఆర్డిఓ మరోసారి పరిశీలిస్తామని చెప్పారన్నారు.తదనంతరం అట్టి కాలనీవాసులు సుధీర్ రెడ్డి దగ్గరకు వెళ్లి తమ సమస్యలను విన్నవించారు.వారి సమస్యలను సావధానంగా ఆలకించిన సుధీర్ రెడ్డి ఆర్.డి.ఓ కు ఫోన్ చేసి ఇక్కడి ప్రజలు దాదాపు 40 సంవత్సరాల క్రితం ఇండ్లు కట్టుకొని ఉంటున్నారు.అట్టి ఇండ్ల నిర్మాణ పనుల్లో ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.దానిలో భాగంగా బ్యాంకులులోన్ కూడా ఇవ్వడం జరిగింది.వారు న్యాయంగా ఇండ్లు కట్టుకొనిఉన్నారు. ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని తెలిపారు. అందురు ఇండ్లకు యజమానులు అని తెలిపారు. ఎవరో కబ్జా పెట్టాలని దురుద్దేశంతో వచ్చి మిమ్మల్ని తప్పుదోవ పట్టించారు అని తెలిపారు. అనంతరం కాలనీవాసులను ఉద్దేశించి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఆందోళనలకు గురికావొద్దు అని హామీ ఇచ్చారు.త్వరలోనే ఇట్టి కాలనీలు పర్యటిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను




**కుత్బుల్లాపూర్ మే 23(ప్రజా జ్యోతి):** సూరారం సాయిబాబా నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు నిమాపక పత్రం అందజేసి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను మాట్లాడుతూ భారతదేశంలో కార్మికుల పక్షాన నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మికుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను తెచ్చిందని అసంఘడిత భవన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసింది యూపీఏ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాలను తెచ్చిందని కార్మిక చట్టాలను రద్దు చేస్తూ బిజెపి నాలుగు భాగాలుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు అప్ప చెప్పిందని దానిపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వంలో పేదలకు సన్న బియ్యం ఉచిత విద్యుత్తు 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తూ పేదల కార్మికుల ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారుజాతీయ వామ పక్ష కార్మిక సంఘాలు ప్రాంతీయ సంఘాలను కలుపుకొని ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి నాయకత్వంలో ఢిల్లీ జంతర్మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనుండమని రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరించాలని బిజెపి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ క్రింది వారికి నియామక పత్రాలు అందజేశారు ఐ ఎన్‌టియుసి జిహెచ్ఎంసి అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి మమ్మద్ అహ్మద్ ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి ఓల్డ్ సిటీ ఇంచార్జ్ మిర్జా షౌకత్ బెగ్ ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి కారువాన నియోజకవర్గం అధ్యక్షులు సయ్యద్ జావిద్ ఖాన్ ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి బహుదూర్ పుర నియోజకవర్గ అధ్యక్షులు ఎండి ఖలీల్ ఐ ఎన్ టి యు సి రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సయ్యద్ షకీల్ ఐ ఎన్ టి యూసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ గారు నియమాగ పత్రాలు అందజేశారు కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ ఐ ఎన్ టి యు సి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు హెచ్ఎంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కూకట్ పల్లి, మే 23 (ప్రజా జ్యోతి) :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులను శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సభ్యులకు క్రియాశీలక సభ్యత్వ నమోదు ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి సైతం పాల్గొనడంతో ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందించిన సందేశాన్ని పార్టీ నేతలకు కార్యకర్తలకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే రోజుల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను లేవనెత్తుతూ ప్రజల కొరకు పాటుపడాలని ప్రతి ఒక్కరికి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఇన్చార్జులు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కోఆర్డినేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఏ ఎల్ పరిశ్రమలో పదవీవిరమణ చేసిన కార్మికుడు ప్రసాద్ బాబు

- హెచ్.ఏ.ఎల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ రాజాప్రశాంత్

**బాలానగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పారిశ్రామిక వాడలోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ పరిశ్రమలో (హెచ్.ఏ.ఎల్) లో కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ కార్యక్రమం ఈ నెల పదవీ విరమణ చేయనున్న హెచ్.ఏ.ఎల్ లో పనిచేస్తున్న కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ చేశారు. ఈ నేపథ్యంలో హెచ్.ఏ.ఎల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ రాజాప్రశాంత్ లు పాల్గొని ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం హెచ్.ఏ.ఎల్ కమ్యూనిటీ హాల్ లో పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి టూల్ రూమ్ డిపార్ట్ మెంట్ కార్మికులు శాలువాతో సత్కరించి పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు. గత 43 సంవత్సరాలుగా హెచ్.ఏ.ఎల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేశారు. భారత దేశానికి సేవలందిస్తున్న త్రివిధ దళాలకు ఎయిర్ క్రాఫ్ట్ అందిస్తున్న హెచ్.ఏ.ఎల్ పరిశ్రమలలో కార్మికుడు పనిచేసినందుకు దేశానికి సేవ చేసే అవకాశం దొరికినందుకు గర్వపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ఎల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ రాజాప్రశాంత్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, క్రాంతికుమార్, నవీన్, ముజీబ్, సత్యనారాయణ, చలం, సుదర్శన్, శ్రీకాంత్, శివ, రవిసుందర్, రాజ్ కుమార్ గౌడ్, లక్ష్మణ్ రాజు, సతీష్, విద్యాసాగర్, బాలచందర్, ఉన్నతధికారులు, యూనియన్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు, మహిళా కార్మికులు, ప్రసాద్ బాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మతోనే గూడు.. కాంగ్రెస్సే ప్రజలకు తోడు.

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- ఎలికట్టలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభం
- లబ్ధిదారులకు ధ్రువపత్రాల అందజేత...
- ఐదేళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు
- ఎలికట్టలో ఎమ్మెల్యే శంకర్ కు ఘన స్వాగతం

**నందిగామ, మే 23(ప్రజాజ్యోతి):** స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా నిరుపేదలకు సొంతింటికలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక ఎంపీడీవో బన్సీలాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి తేజస్వి తదితరులతో కలిసి ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక 70వ దశకంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని ఉద్దేశంతో సొంతింటి కలను నెరవేర్చిందని గుర్తు చేశారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో అప్పటిలో నిర్మించినవేనని గుర్తు చేశారు. తరువాత కాలంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరా క్రాంతి పథకం పేరిట ఇల్లు నిర్మించి ఇచ్చారని పేర్కొన్నారు. తాజాగా ఇందిరమ్మ ఇండ్ల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి మరో అడుగు ముందుకు వేశారని అన్నారు. ఈ సందర్భంగా శంకుస్థాపన అనంతరం లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో బన్సీలాల్



పంచాయతీరాజ్ ఏ ఈ. గోపాల్ పంచాయతీ కార్యదర్శి తేజస్విని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగి సాయిలు నాయకులు వెంకట్ రామ్ రెడ్డి ముబారక్ ప్రవీణ్ ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దుల మల్లయ్య యాదవ్ నాయకులు నారం పెంట రెడ్డి బెంది మోహన్‌రెడ్డి కావలి శ్రీశైలం గున్న శివలింగం యాదవ్ చాకలి చంద్రయ్య ఆర్ల యాదయ్య యాదవ్ మధుకర్ గౌడ్ బెంది వెంకట్ రామ్ రెడ్డి నారం శ్రీపాద రెడ్డి బుడ్డ నర్సింలు యూసుఫ్ మియా ఆంజనేయులు గౌడ్ రాజు ముత్యాల రాములు జంగయ్య శివ నారం కృపాద రెడ్డి కార్తీక్ రెడ్డి భీమయ్య యాదయ్య గడ్డమీది శ్రీను, కమ్మదనం నవీన్, లింగారెడ్డిగూడెం అశోక్, బండి మాణిక్యం, నరసింహ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణహుతితో ముగిసిన విష్ణు శివాలయం బ్రహ్మోత్సవాలు



- అత్యంత వైభవంగా మూడు రోజుల పాటు స్వామి వార్ల కు ప్రత్యేక సేవలు
- అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసుకున్నాం
- ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ

**శామీర్ పేట్, మే 23,(ప్రజాజ్యోతి):** ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం బ్రహ్మోత్సవాలు పూర్ణహుతి తో శుక్రవారం ముగిశాయి. మూడు రోజుల పాటు ఆలయంలో బ్రహ్మోత్సవాలు కన్నులపండుగలా సాగాయి. చివరి రోజు సుప్రభాత సేవతో మొదలుకొని వాయిద్య గోష్టి, నిత్య అర్చన, మూలమంత్ర హవనం, సుదర్శన హోమం, రుద్ర హవనం, బలిహరణం, మహాదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం, తీర్థప్రసాదం వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించి 39వ బ్రహ్మోత్సవాలను మహాపూర్ణహుతితో ముగించారు. మూడు



రోజుల పాటు వైభవంగా జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితులు మంత్రోచ్చరణాల మధ్య స్వామివారి ఆశీర్వాచనం చేశారు. అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసుకున్నామని ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమం లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించగలిగామని తెలిపారు. ప్రధానంగా బ్రహ్మోత్సవాలకు విజయవంతం అయ్యేందుకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, పోలీస్ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎల క్ట్రానిక్ మీడియా, దాతలకు ఆలయ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

**బాలానగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.నరేష్ రెడ్డిని శుక్రవారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, సీనియర్ నాయకులు మండడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్ ముదిరాజ్, మహమ్మద్ బాబా, ఎలిజాల యాదగిరి, సింగజోగి రామేశ్వర్, మహేందర్ రెడ్డి తదితరులు ఏసీపీ నరేష్ రెడ్డిని కలిసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మకం పెంచాలి

- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా
- రాజేంద్రనగర్ లో నిర్వహించిన ఉపాధ్యాయుల ట్రైనింగ్ సెంటర్‌లో విద్యాశాఖ పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా



**రాజేంద్రనగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మకం పెంచాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు జరుగుతున్న ట్రైనింగ్ సెంటర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 60 శాతం పైగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లోకి వెళుతున్నారన్నారు. మన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వస్తుంది అన్నారు. విద్యార్థుల్లో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాల్సిన అవసరం మనందరి మీద ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అందరు ఉపాధ్యాయులకు అధికారులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తర్వాత ఎన్రోల్మెంట్లో స్పష్టమైన మార్పు కనపడాలన్నారు.మనం నాణ్యమైన విద్యను అందిస్తే విద్యార్థులు మన వద్దకు వస్తారన్నారు. శిక్షణను విజయవంతంగా ముగించుకొని బడిబాటలో గ్రామస్తులకు తల్లిదండ్రులకు శిక్షణ విషయాన్ని తెలియజేసి బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఉత్తమ విద్యార్థులు క్వాలిఫికేషన్ కలిగిన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాల లోనే ఉన్నారని విషయం గ్రామస్తులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల అందరిపై వ్యక్తిగత శ్రద్ధ వహించి అందరూ అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. బాగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల సూచనలు తీసుకోవాలి పాఠశాలలో విద్యార్థులు చేరిక నిలకడ నిరంతరం పెరిగేలా ప్రణాళికలు రచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ రమేష్, డిఈఓ సూసిందర్ రావు, కోర్స్ డైరెక్టర్ శంకర్ రాథోడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాందేవ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, మే 23 (ప్రజా జ్యోతి) :** రాందేవ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు గురువారం ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్ట్ ఉద్యమకారుడు విద్యా వెంకట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రామారావు, సముద్రాల కిరణ్, రాకేష్, స్థానిక రాజకీయ నాయకులు మేకల మైఖేల్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిన్నారులకు విద్యారంభంలో మౌలిక నైపుణ్యాలు అవసరం



**రాజేంద్రనగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** చిన్నారులకు విద్యారంభంలో మౌలిక నైపుణ్యాలు అవసరం అని మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ శేర్ లింగం పల్లి ప్రాజెక్ట్ మైలార్దేవుపల్లి సెక్టర్ బాబుల్ రెడ్డి నగర్ లో శుక్రవారం మహిళా బిల్డింగ్ ప్రథమ్ ఫౌండేషన్ హిమ బిందు, అంగన్వాడి కేంద్రం -2 అనిత ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు విద్యా రంభంలో మౌలిక నైపుణ్యాలు, అనుకూల వాతావరణం కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల మాధ్యమంగా చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించడం వల్ల భవిష్యత్తులో వారు నైపుణ్యం గల విద్యార్థులుగా ఎదగగలరని అన్నారు. నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ చిన్నారులకు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ఈ విధమైన మేళాలు వారిలో ఆసక్తిని రేకెత్తిస్తాయని అన్నారు. చిన్న వయస్సులోనే విద్యాబోధన ప్రారంభమైతే, పిల్లలు భవిష్యత్తులో మెరుగైన స్థాయికి చేరగలరు అని అన్నారు.దసీడీపీఓ కవిత మాట్లాడుతూ... ఈ మేళా ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక, సామాజిక మరియు భావనాత్మక అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యం. పిల్లలు ఆటల ద్వారా నేర్చుకుంటారు. అనే సూత్రంతో, ఈ కార్యక్రమంలో అనేక రకాల గేమ్స్, కథల కార్యక్రమాలు, బొమ్మల ప్రదర్శనలు, అభినయ నాటికలు, మరియు కళా కార్యక్రమాలు నిర్వహిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సూపర్వైజర్, పద్మజ, అశోక్, సునీల్, ప్రవీణ్, సన్నీ, కార్తీక్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, మాధవి, రత్న, గౌరీ ప్రేమ దేవి, ఆశవర్కర్లు మంగ, మణెమ్మ, రేణుక పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో తమ వాటా తమకు దక్కాల్సిందే...

- మాల మహానాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మాలలకు తీవ్ర అన్యాయం

**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని మాల మహానాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ దళితుల పక్షాన ఉంటుందని చెబుతూనే దళితులపై చిన్నచూపు చూస్తుందని కాంగ్రెస్ ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన మాల సామాజిక వర్గానికి అన్యాయమే జరుగుతుందనడం దళితులను చిన్నచూపు చూడడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రతి గ్రామంలో 200 నుంచి 400 వరకు ఉన్న మాల కుటుంబాలకు ఏ ఒక్క కుటుంబానికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు. ఎన్నికలప్పుడు మాత్రం మాలల ఓట్లు కావాలి కానీ సంక్షేమ పథకాలు మాత్రం మాలలకు అందవా.? అని ఆయన ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరిస్తూ ఇకనైనా మాలలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా తమకు దక్కాల్సిందేనని లేదంటే కాంగ్రెస్ కార్యక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తామని డిమాండ్ చేయడంతో పాటు మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

- 2 లక్షల 90 వేలు విరాళం అందించిన మోరంపూడి శ్రీధర్ పద్మజ దంపతులు
- ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి
- తంగడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్



**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** తంగడపల్లి గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని గ్రామ మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ ధ్వజస్తంభం కోసం హైదరాబాద్ మణికొండ కు చెందిన మోరంపూడి శ్రీధర్ పద్మజ దంపతులు ఆలయ నిర్మాణంలో తమ వంతు సహకారంగా 2,90,000 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళం అందచేసిన శ్రీధర్ పద్మజ దంపతులను ఆలయ కమిటీ తరపున సత్తయ్య గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మోరంపూడి శ్రీధర్ మాట్లాడుతూ... గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మించడం గ్రామానికి గ్రామ ప్రజలకు ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవాటు చేసుకోవాలని దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఆలయ నిర్మాణానికి భాగస్వామిని అవుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ప్రతి ఒక్కరూ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్ చంద్రయ్య గౌడ్, గొంగుపల్లి వెంకటయ్య కావలి నారాయణ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆ యూనియన్ గౌరవ రాష్ట్ర అధ్యక్షులు షౌకత్ పాషా అన్నారు. తెలంగాణ విద్యుత్తు ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 సరూర్ నగర్ డివిజన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలుతో కలిసి ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధి యూనియన్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కావలి వెంకటేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలీల్, ఉపేందర్, శ్రీకాంత్, పెద్దులు, శివకుమార్ రెడ్డి, రాజు, ఫయాజ్, శ్రావణ్ కుమార్, జై సుధన్ రెడ్డి, ఉదయ్ కిరణ్, రాజు, ప్రవీణ్, హరీష్ రెడ్డి, మహేందర్ రావు పాల్గొన్నారు.



# రక్త సంబంధిత వ్యాధుల నివారణకు ప్రినేటల్ డయాగ్నోసిస్

**హైదరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్)కి చెందిన కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధుల నివారణకు ముందడుగు వేసిందని టీఎస్ సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తలసేమియా లేదా సికిల్ సెల్ క్యారియర్‌లుగా గుర్తించబడిన దంపతులకు ప్రినేటల్ డయాగ్నోసిస్(పిఎన్‌డీ) పరీక్షలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ముందడుగు సమాజంలో తలసేమియా మేజర్, సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న పిల్లల జననాన్ని తగ్గించే లక్ష్యంతో చేపట్టిన సమగ్ర నివారణ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన భాగం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధుల నివారణకు పునాది పడుతుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 'ప్రినేటల్ డయాగ్నోస్టిక్ సెంటర్' సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్ డీ) కలిసి పనిచేయడం ద్వారా 2035 నాటికి తలసేమియా లేని జనవాలను సాధించడమే టీఎస్ సీఎస్ అంతిమ లక్ష్యం అన్నారు. చీఫ్ మెడికల్ రీసెర్చ్ ఆఫీసర్, సెక్రటరీ డాక్టర్ సుమన్ జైన్, వైద్య అధికారి డాక్టర్ కె.సరోజ, టీఎస్ సీఎస్ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ జి.పద్మ, ఫెర్నాండెజ్ హాస్పిటల్ ప్రసూతి వైద్యురాలు డాక్టర్ గీత కోలార్ పాల్గొన్నారు.

# పంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన

**ఉత్సాహంగా కొనసాగుతున్న రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం**

**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాలలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుంది. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి రమ్య, డాక్టర్ కవిత కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... పంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా వాడకం తగ్గించడం పంట మార్పిడి వల్ల నేలతల్లి ఆరోగ్యానికి కాపాడవచ్చు అని తెలిపారు. చెట్లను పెంచడం వలన పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చని వివరించారు. చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఫామ్ సాగు గురించి రైతులకు వివరించారు. విస్తరణ అధికారి మౌనిక రైతులు నకిలీ విత్తనాల పట్ల పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రాజేష్, అపూర్వ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో ఆప్ట్రోనిక్స్ తొలి ఆపిల్ ప్రీమియం స్టోర్ ప్రారంభం

**బంజారాహిల్స్,మే23(ప్రజాజ్యోతి):** భారతదేశంలో అతిపెద్ద ఆపిల్ ప్రీమియం రీ సెల్లర్ అయిన ఆప్ట్రోనిక్స్, తెలంగాణ తొలి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను నగరంలో వైభవంగా ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ స్టోర్‌లో ఇప్పుడు ప్రత్యేకమైన ఆపిల్-అధీకృత సర్వీస్ సెంటర్ కూడా ఉంది, ఇది ఒకే చోట సమగ్రమైన ఆపిల్ అనుభవాన్ని అందించనుంది. ఈ స్టోర్ ప్రారంభం ఆప్ట్రోనిక్స్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణలోని ఆపిల్ రిటైల్ కార్యకలాపాలకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ప్రత్యేక మైన ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా, స్టోర్‌ను సందర్శించే కస్టమర్‌లు తాజా ఐఫోన్‌లు, మ్యాక్‌బుక్‌లు, ఐప్యాడ్‌లు మరియు ఉపకరణాలతో సహా ప్రతి ఉత్పత్తిపై కనీసం 12% తగ్గింపును పొందవచ్చు అని అన్నారు. ఈ ప్రారంభం ఆపిల్ యొక్క తాజా సాంకేతికతకు అసాధారణమైన సేవ , లభ్యతను అందించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది" అని అన్నారు. కొత్త స్టోర్ అత్యాధునిక ఆపిల్ ఉత్పత్తులకు కేంద్రంగా మాత్రమే కాకుండా, సౌకర్యవంతమైన



సేవ మరియు నిపుణుల సలహా కోసం గమ్యస్థానంగా కూడా పనిచేస్తుంది. మీరు మీ మొదటి ఐఫోన్‌ను కొనుగోలు చేయాలను కుంటున్నా లేదా పాత మ్యాక్‌బుక్‌ను విక్రయించాలనుకుంటున్నా, ఆప్ట్రోనిక్స్ ప్రతి కస్టమర్ ప్రయాణం ప్రీమియం అని నిర్ధారిస్తుంది. అని అన్నారు.

# కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఐఏఎస్

**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్, కార్పొరేటర్లు మంజుల రెడ్డి,చందానగర్,వి సింధు ఆదర్శ రెడ్డి, భారతి నగర్ డివిజన్, మేట్టు కుమార్ యాదవ్ పటాన్చెరువు డివిజన్, వి గంగాధర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్, బి రాజ్ కుమార్,యూసఫ్ కూడా డివిజన్, దేదీప్య,వెంగళరావు నగర్ జగదీశ్వర్ గౌడ్,మాదాపూర్ డివిజన్,పుష్ప నగేష్ యాదవ్ రామచంద్రపురం డివిజన్ జిహెచ్ఎంసి, అలాగే అన్ని సర్కిల్ల ఉప కమిషనర్లు మరియు సూపర్ టెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్?డే ఐఏఎస్ మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై




చర్చించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని తెలియచేశారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ తెలియచేసారు.

# హైదర్ గూడలో అట్టహాసంగా ప్రణవ భక్త సమాజం శతాబ్ది వేడుకలు






**మూడు రోజుల పాటు ఉత్సవాలు**

**రాజేంద్రనగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా లోని హైందవ నగర్ లో శ్రీ ప్రణవ భక్త సమాజం ఏకశత పంచోత్తర మహోత్సవాలు శుక్రవారం ఆర్భాటంగా ప్రారంభమయ్యాయి. ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాలు శుక్రవారం ఉదయం ప్రణవ పతాకావిష్కరణ, అఖండ దీపారాధన తో మొదలయ్యాయి. వివిధ ఆశ్రమాల అధిపతులు శ్రీశ్రీశ్రీ శంకరానందగిరి స్వామీ, నిత్యానంద భారతి స్వామి, దయానందగిరి స్వామి తదితరులు ఉపన్యాసాలు, దివ్య ప్రవచనములతో భక్తులను పరవశింప చేశారు. యాదగిరిగుట్ట గాయత్రి భజన బృందం. ఉప్పరపల్లి శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు జరిగాయి. కుంకుమార్చన, లలిత సహస్రనామం కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు ప్రణవ్ భక్త సమాజం అధ్యక్షులు మోద్ర నరసింహా తెలిపారు. చేవెళ్ల దేవుని ఎర్రవల్లి వీరాంజనేయ భజన మండలి, శంషాబాద్ సద్గురు సంకీర్తన భక్త బృందం వారిచే భజన కార్యక్రమాలు జరిగాయని వివరించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు మహోత్సవాలు ప్రారంభమవుతాయని, ఉదయం 11 గంటలకు మహోత్సవాల ప్రవచనాలు ఉంటాయని చెప్పారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, మహాకవి సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు ఉంటాయని వెల్లడించారు.




## అత్తాపూర్ లో బైకును అడ్డగించి, దాడి దారిదోపి కేసును చేదించిన అత్తాపూర్ పోలీసులు

**ఇద్దరు నిందితుల అరెస్టు, నగదు, బైక్, సెల్ ఫోన్లు స్వాధీనం**

రాజేంద్రనగర్, మే 23 (ప్రజా జ్యోతి) ఫైనాన్స్ కంపెనీ వాళ్ళమంటూ బైక్ పై వెళుతున్న వ్యక్తిని ఆపి అతనిపై దాడి చేసి అతని వద్ద ఉన్న నగదును ఎత్తుకెళ్లిన కేసును చేదించిన అత్తాపూర్ పోలీసులు ఇద్దరు నిందితులు అరెస్టు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ బషీర్ గత రెండు రోజుల క్రితం తన బంధువుకు చెందిన షైన్ బైక్ పై అత్తాపూర్ లోని కాల హనుమాన్ దేవాలయం సమీపంలో పిల్లర్ నెంబర్ 161 దగ్గర మెహిదీపట్నం నుండి ఆరంగర్ వైపు వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు రిలయన్స్ మార్ట్ వద్ద అతనిని అడ్డగించి బైకు ఫైనాన్స్ లో ఉందని చెప్పి అతని బైకు తాళం తీసుకునేందుకు ప్రయత్నించారు. వాహనాన్ని సీజ్ చేస్తామని అలా చేయవద్దు అంటే ఎనిమిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీ గుర్తింపు కార్డు చూపించాలని బాధితులు ప్రశ్నించగా అతనిపై దాడి చేశారు ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. అతని వద్ద ఉన్న 2500 లాక్కొని పరారయ్యారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి సీసీ కెమెరాల ఆధారంగా అన్నిందితులను గుర్తించడం జరిగింది అత్తాపూర్ లోని చిక్ఛోని ప్రాంతానికి చెందిన సర్దార్ అర్బన్ సింగ్, అత్తాపూర్ లోని సాయి నగర్ కు చెందిన సచిన్ పవర్ అనే ఇద్దరు నిందితులను శుక్రవారం అరెస్టు చేసి కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 2500 నగదు, పల్సర్ బైక్, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.ద

## ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్లో ముగిసిన సమ్మర్ క్యాంప్-2025

**హైదరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించడానికి రూపొందించిన కార్యక్రమాలలో భాగంగా ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ఇటీవలే సమ్మర్ క్యాంప్-2025 శుక్రవారం విజయ వంతంగా ముగిసిందని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. ఇందులో సృజనాత్మకతను రేకెత్తించే ఊహాత్మక కథ చెప్పే సెషన్‌ల నుండి వాల్ హ్యాంగింగ్‌లు, కీచైన్ తయారీ, బొటనవేలు పెయింటింగ్, క్లే మోడలింగ్, బాటిల్ పెయింటింగ్ వంటి ఆర్ట్, క్రాఫ్ట్ వర్క్‌షాప్ లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సెషన్‌లు వారిలో కళాత్మకను పెంచడమే కాకుండా చక్కటి నైపుణ్యాలను కూడా మెరుగు పరిచాయని తెలిపారు. విద్యార్థులు నిప్పులేని వంట తరగతులతో పాటు రుచికరమైన వంటకాలను నేర్చుకున్నట్లు తెలిపారు. పజిల్ వర్క్ వంటి కార్యకలాపాలు నైపుణ్యాలను పదును పెట్టడానికి సహాయపడ్డాయని చెప్పారు. ఈ శిబిరంలో జుంబా, యోగా, కరాటే, ఆత్మరక్షణపై సాధికారత సెషన్‌లతో ఫిట్‌నెస్, వెల్నెస్‌ను పై అవగాహన కల్పించామన్నారు. ఫోటోగ్రఫీ సెషన్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు.

# ఒకే కుటుంబాన్ని కి చేందిన నలుగురు అదృశ్యం

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . మే .23 ( ప్రజా జ్యోతి ) :** భర్త మరో మహిళా తో సన్నిహిత్యముగా వుంటూ భార్య పిల్లను పట్టించు కోకపోవడం తో భార్య భర్తల మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలోఒకే కుటుంబానికి చెందిన తల్లి కుమారుడు ఇద్దరు కూతురులు అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు, వ శంకర్‌లు తెలిపిన వివరాల ప్రకారం .. బోరబండకు చేందిన పల్లపు అనిత(35)కు ఓల్డ్ బోయినపల్లికి చెందిన చెంచయ్య తో ఇరవై సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వీరికి ఒక కుమారుడు ధనుష్ కుమార్, ఇద్దరు కుమార్తెలు లక్ష్మి మానస, అమీనా సంతానం వున్నారు, వీరు ఎంతో సంతోషంగా జీవనం సాగిస్తున్నారు ఈ క్రమం లో భర్త చెంచయ్య కు కోటేశ్వరి అనే మహిళా తో పరిచయం ఏర్పడింది దీంతో గత కొంత కాలంగా కుటుంభం లో కలహాలు ఏర్పడి గొడవలు జరుగుతున్నాయి. భర్త భార్యను పిల్లలను పటించు కోవడం మానేసాడు ,ఈ క్రమం లో రెండు రోజుల క్రితం భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. మనస్థాపం చేందిన పిల్లలు భార్య బుధవారం ఇంటినుండి వెల్లిపోయారు విషయం తెలుసుకున్న అనిత కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయగా పని చేయడం లేదు అని వస్తున్నది. తెలిసినవారిని బంధువులను ఆరాతీసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో శు క్రవారం అనిత సోదరి లక్ష్మి ప్రసన్న బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది, ఈ నేపథ్యం లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు, ఈ క్రమం లో ఆమె సెల్ ఫోన్ ఆధారంగా పోలీసులు గాలిస్తున్నాట్లు పోలీసులు తెలిపారు.



# సెట్ బ్యాక్ ఆక్రమించి దొంగ పర్మిషన్ తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**టశేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 5వ ఫేస్ లోని 650 కుటుంబాలు నివాసిస్తున్నాయి మాసెట్ బ్యాక్‌ను అక్రమంగా ఆక్రమించి రోడ్డుగా చిత్రీకరించి దొంగ పర్మిషన్ తీసుకున్నా వారి పై కఠిన చర్యలు తీసుకొని మా సెట్ బ్యాక్ మాకు ఇప్పించాలని పిఎసి చైర్మన్ గాంధీ ని వివేకానంద నగర్ కాలనీ లో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన జనప్రియ నగర్ 5 వ ఫేస్ కాలనీ వాసులు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 5 వ ఫేస్ లోని 650 కుటుంబాలు నివాసిస్తున్నాయి.మా సెట్ బ్యాక్ ను దొంగ పర్మిషన్ తో 25 సంవత్సరాలుగా హుడా అప్రూవర్ ప్లాన్ తో కూడిన మా సెట్ బ్యాక్ ను అపహరించే పనిలో కొంతమంది స్వార్థపరులు జిహెచ్ఎంసి ని మోసం చేసి దొంగా పత్రాలు సృష్టించి, ఆ పత్రాలతో రోడ్డు గా చిత్రీకరించి అధికారులను కూడా తప్పుద్రోవ పట్టించి, మోసం చేసిన మోసగాళ్ల భారీ నుంచి కాపాడాలని గౌరవ ఎమ్మెల్యే కి,కార్పొరేటర్ కి, హైడ్రా కమిషనర్ జిహెచ్ఎంసి కమిషనర్ కి, జోనల్ కమిషనర్‌కి, ఉప కమిషనర్ కి, ప్రతి అధికారుల చుట్టూ తిరుగుతున్నాం ఈనాటికి 16 వ రోజు నిరసన దీక్షా చేస్తున్నాం అని,శుక్రవారం చుట్టపు చూపుగా వచ్చిన డీసీ వచ్చి మీరు,సెట్ బ్యాక్ ఆక్రమణ చేసిన బిల్డర్ కలిసి మాట్లాడుకోండి అని ఉచిత సలహా ఇచ్చారు.తప్పా సమస్య పరిష్కరించాలని .25 సంవత్సరాల మా డాక్యుమెంట్ ప్రకారం



న్యాయం చేయాలని మరోసారి ఎమ్మెల్యే గాంధీని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది అని కాలనీ వాసులు తెలియచేసారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ జనప్రియ నగర్ 5వ ఫేస్ కాలనీ వాసులుకు న్యాయం జరిగేలా చూస్తానని, అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని,ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,కాలనీ వాసులు అధైర్య పడవద్దు అని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జనప్రియ నగర్ 5వ ఫేస్ కాలనీ వాసులు జాగృతి వేణుగోపాల్ రావు, శేఖర్ రెడ్డి, రవి కుమార్, రామ్ కిషన్ రావు, రామాంజ నేయులు, చినబాబు, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఎంపీడీవోలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస పథకాలను అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్పల్లి, షాబాద్, మొయినాబాద్, నవాబ్ పేట్ ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ వికాస్ పథకాన్ని అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్ నుండి 600 స్క్వేర్ ఫీట్ వరకు ఇల్లు కట్టుకోవాలని రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూన్ 2వ తేదీన రాజు యువ వికాసం లబ్ధిదారులు ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు, శంకర్పల్లి ఎంపీడీవో వెంకటయ్య, మొయినాబాద్ ఎంపీడీవో సంధ్య, నవాబ్ పేట్ ఎంపీడీవో అనురాధ షాబాద్ ఎంపీడీవో అపర్ణ పాల్గొన్నారు.



## భర్త దగరకు వెళ్లిన మహిళా అదృశ్యం



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . మే 23 (ప్రజా జ్యోతి ):** భర్త దగరకు వెళ్లిన ఓ మహిళా అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్రకు చెందిన దయానంద్. ఆశ లతా (37)లు భార్య భర్తలు వీరికి ఇద్దరు కుమారులు వున్నారు అయితే భర్త మహారాష్ట్ర నాందేడులో ఉద్యోగం చేస్తుండగా భార్య ఆశాలత ఓల్డ్ బోయినపల్లిలోని నివాసం వుంటూ టైలరింగ్ చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటూ జీవనము సాగిస్తున్నది. వేసవి సెలవుల నేపథ్యంలో నెల రోజుల క్రితం భర్త తన పిల్లలను నాందేడ్ కు తీసుకువెళ్లాడు ఈ క్రమంలో పిల్లలను చూడటానికి భర్త వద్దకు సోమవారం బయలు దేరి వెళ్లిన భార్య అక్కడకు చేరుకోలేదు. కానీ తాను నాందేడ్ కు చేరుకున్నాను అని బోయినపల్లిలో ఉంటున్న సోదరికి ఆశాలత మెసేజ్ చేసింది ఆతరువాత ఆమె ఫోన్ పనిచేయడం లేదు నాలుగు రోజులైనా ఆశాలత భర్త వద్దకు చేరుకోలేదు బోయినపల్లికి రాలేదు ఫోన్ పని చేయడం లేదు దీంతో అనుమానం వచ్చిన సోదరి శుక్రవారం బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య**



**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మంత్రి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మినిస్టర్ కోటర్స్ లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరింత ప్రజాసేవ చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# కంటోన్మెంట్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి బోర్డు సహకరిస్తుంది.



**సికింద్రాబాద్./కంటోన్మెంట్. మే.23(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సమావేశం శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సమావేశానికి బోర్డు అధ్యక్షులు,బ్రిగేడియర్ ఎస్ వి నంజు నాదేశ్వర,నామినేటెడ్ సివిల్ సభ్యురాలు భానుక నర్మద,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత సమావేశంలో ప్రతిపాదించిన భవన నిర్మాణాల బైలాస్ లకు కేంద్రం కొన్ని సూచనలు చేయడంతో వాటిలో మార్పు చేర్పులు చేసి తిరిగి ప్రవేశపెట్టగా బోర్డు ఆమోదం తెలిపింది. అదేవిధంగా సిఖ్ విలేజ్ చౌరస్తాలో శివాజీ విగ్రహం పెట్టడానికి నామినేటెడ్ సభ్యురాలు ప్రతిపాదించగా ఎమ్మెల్యే సున్నితంగా తిరస్కరించారు. బోర్డు అధికారులు కూడా హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చౌరస్తాలలో విగ్రహాలు పెట్టడానికి అనుమతులు లేవంటు తెలిపారు. మడ్ ఫోర్డ్ హాకీ గ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా నిధులు మంజూరయ్యాయని,బోర్డు కూడా అనుమతులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపారు. కాని తాళాలు వారి వద్ద ఉంచుకోవడం ఎందుకు అని అడిగారు. కంటోన్మెంట్ నియోజక వర్గాన్ని పార్టీలకు అతీతంగా కలిసి అభివృద్ధి చేద్దామంటు చర్చించారు. కంటోన్మెంట్ ఏరియాలో మంచినీటి సామర్థ్యం పెంచాలని ఎమ్మెల్యే కోరడంతో బోర్డు అధికారులు అంగీకరించారు. కానీ బోర్డు తరుపున రిజర్వాయర్లు లేక నీటి సామర్థ్యం సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కావున బోర్డు తరుపున రిజర్వాయర్లు,ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి బోర్డు అధికారులు స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. మల్టీ ఫంక్షన్ హాల్ లో నిర్మాణం రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు స్థలాలు అందించాలని కోరారు. బోయిన్పల్లిలోని వివేకానంద పబ్లిక్ స్కూల్ ప్రాంతంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రతిపాదించగా ఎంపి,బోర్డు సభ్యురాలు ల పట్టే నెరవేరింది. అక్కడ పాఠశాల ఏర్పాటుకే బోర్డు ఆమోదం తెలిపింది.

**నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద**

పార్టీలకు అతీతంగా కంటోన్మెంట్ ఏరియాలోని వార్డులన్నీ అభివృద్ధి చేయడానికి ఎంపి ఈటల రాజేందర్,రక్షణ శాఖ అధికారులు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బోర్డు పరిధిలోని 8వార్డుల అత్యవసర అభివృద్ధి కోసం 5కోట్లు మంజూరు అయ్యాయాన్ని తెలిపారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే లు మంత్రులు స్పోర్ట్స్ కాంప్లెక్స్,రామన్న కుంట చెరువు అభివృద్ధి,వార్డుల అభివృద్ధి సదుపాయాలు కల్పించడంలో అభివృద్ధి చేస్తామంటు ప్రగల్భాలు పలికారే తప్ప అభివృద్ధి చేయడంలో ముందుకు రాలేదన్నారు. ప్రస్తుత కంటోన్మెంట్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువస్తు అభివృద్ధికి సహకరిస్తుండడం అభినందనీయం అన్నారు. బోర్డు పరిధిలోని అన్ని కాలనీలకు మంచినీటి సరఫరా చేయడానికి రిజర్వాయర్ల ఏర్పాటు ఓవర్ హెడ్ ట్యాంకుల అభివృద్ధి చేపడతాము,అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి స్థలాలు కేటాయిస్తు సహకరిస్తామని తెలిపారు.

**ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడతు...**

కంటోన్మెంట్ లోని దోభీఘాట్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 23.5 కోట్ల రూపాయలు కేటాయించిందని నిర్మాణానికి సంబంధించిన ఎంవోయూ కూడా జరిగిందని , కంటోన్మెంట్ బోర్డు చరిత్రలోనే ఇది గొప్ప సందర్భమని, ముఖ్యమంత్రి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, కంటోన్మెంట్ బోర్డ్ సిఈవో సమన్వయంతోనే ఇది సాధ్యమైందని వారికి ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి నీటి కొరత తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం5.9 ఎంజిడి ఉన్న సరఫరా ను 1 ఎంజిడి పెంచి 6.9 ఎంజిడి నీళ్లు సరఫరా చేస్తుందని అవసరమైతే అదనంగా కూడా నీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కాని బోర్డులో ఆ నీటిని వినియోగించుకోవడానికి సరైన వసతులు లేవని ఎమ్మెల్యే అన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే పంప్ హౌస్ లు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, స్థలం కేటాయిస్తే రిజర్వాయర్ కూడా నిర్మించడానికి సిద్ధంగా ఉందని ఈ మేరకు ముఖ్యమంత్రి గారు వాటర్ వర్క్స్ ఎండితో కూడా మాట్లాడారని ఎమ్మెల్యే తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో స్థలం కేటాయిస్తే రాష్ట్రప్రభుత్వం మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ల నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ పాఠశాలల నిర్మాణానికి కూడా సిద్ధంగా ఉందని,అదేవిధంగా రామన్న కుంట చెరువును శుద్ధి చేసి,వాకింగ్ ట్రాక్లు నిర్మించి అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## అకాల వర్షాల కారణంగా సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):** అకాల వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు ఇబ్బందులు కలగకుండా సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి సంబంధించిన వివరాలు అధికారుల నుండి తెలుసుకుని, అవసరమైన సూచనలను చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ధాన్యం కొనుగోలు తుదిదశకు చేరిందని తెలిపారు. వర్షాల ప్రభావంతో తేమ శాతం పెరుగుతున్న నేపథ్యంలో, ధాన్యాన్ని వారం రోజులలోపు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్య కుప్పలు ఉండకూడదని, వాటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే టోకెన్లు జారీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్న నేపథ్యంలో, ప్రతి ఏపీఎం తమ అవసరానికి అనుగుణంగా వాటిని వెంటనే తీసుకోని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మిల్లర్లతో సమన్వయం చేసి ధాన్యాన్ని వెంటనే మిల్లుల వద్ద దిగించేందుకు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి తెలిపారు. కేంద్రంలో ఉన్న ధాన్యపు పరిమాణానికి అనుగుణంగా లారీలను పంపించాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కు సూచించారు. కేంద్రాల నుండి నివేదికలు పూర్తిగా స్పష్టంగా,ఖచ్చితంగా సమర్పించాలన్నారు. ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డేటా ఎంట్రీ చేసి రైతులకు వెంటనే నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు,మండల వ్యవసాయాధికారులు,ఎ.ఈ.ఓ లు, ఏపియం లు,సి.సి లు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశ వేడుకలలో పాల్గొన్న

**గద్వాల( ప్రజా జ్యోతి) మే 23:** గద్వాల పట్టణంలోని సంతోష్ నగర్ గద్వాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన ప్రభావతి ఆనందరావుల నూతన గృహ ప్రవేశ వేడుకలలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై ఆనందరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాండ్రపాడు గ్రామంలో ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్ట దేవాలయ ప్రారంభోత్సవం



**ప్రజాజ్యోతి మే 23(గద్వాల డివిజన్) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్ట మరియు దేవాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగాహాజరై కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సభా వేదికపై బాసు హనుమంతు నాయుడును గ్రామస్తులు వాల్మీకి నాయకులు అభిమానులు ఘనంగా శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహర్షి వాల్మీకి అలోచన విధానం గొప్పదని మహర్షి వాల్మీకి సమాజానికి విలువైన గ్రంథాలూ అందించారని మహర్షి వాల్మీకి కృషి పట్టుదలకు నిదర్శనం అన్నారు. మానవ సమాజానికి విలువైన కుటుంబ వ్యవస్థ నిర్మాణానికి ప్రముఖ పాత్ర వహించారు అని తెలిపారు. గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని వాల్మీకులు కూడా అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మోనేష్ డి. శేఖర్ నాయుడు ఎస్.రాము నాయుడు వెంకటేష్ నాయుడు గోవిందు ఎల్లం దొడ్డి రాజు నాయుడు రాయపురం వీరేష్ వాల్మీకి నాగరాజు శ్రీ రాములు కంగారు తిమ్మప్ప సామెలు కృష్ణ ఆంజనేయులు, మునేప్ప లింగన్న రాజు రామాంజనేయులు, నల్లగట్టు రాముడు తోపాటు వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## పేరుకే మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరం

**గద్వాల( ప్రజా జ్యోతి) మే 23:** ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ,,గద్వాల మున్సిపాలిటీ లోని ఐదవ వార్డు ఎలాంటి అభివృద్ధి పథకాలకు నోచుకోని వార్డు జిల్లా కేంద్రంలో భాగమైన వెంకటోనిపల్లి అయినప్పటికీ గ్రామంలో సరైన రోడ్లు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాకాలం సంభవిస్తున్నందువలన గ్రామంలోని మురుగునీరు ఏరులై పారుతుంది రోడ్లు గుంతలు గుంతలు ఉండడంతో అగుంతల్లో మురుగు నీరు చేరి వాటిపై దోమలు బారిన, ప్రజలు మలేరియా, టైఫాయిడ్,డెంగు, డయేరియా, మొదలగు వ్యాధులు వచ్చే ఆస్కారం ఉందని అన్నారు. వెంకటోనిపల్లి 5 వార్డు గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీగా ఏర్పడి గత ఏర్పడుతున్నాయి కావున దీనిపై మున్సిపాలిటీ చర్యలు తీసుకోవాలని కోరారు.

## వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎరువులు, విత్తనాల జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సకాలంలో అందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు.టాస్క్ ఫోర్స్ టీంలు తమ పరిధిలోని విత్తనాల విక్రయ షాపులను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు.రైతులు మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసేలా చూడాలని సూచించారు.డిఏపీ,కాంప్లెక్స్ ఎరువుల ప్రస్తుత స్టాక్, అవసరమైన పరిమాణాన్ని మండలాల వారీగా పూర్తి జాబితాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.గ్రిన్ మెన్యూర్,ఎరువుల అవసరం ఉంటే,సంబంధిత వివరాలను తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖాధికారులు రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు, సూచనలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,డిఎస్పీ మొగలయ్య,వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి,మండల వ్యవసాయాధికారులు,పోలీసు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల నియంత్రణ కు కఠిన చర్యలు. జిల్లా కలెక్టర్ విజయేంధిర బోయి




**మహబూబ్ నగర్ మే 23 ( ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వ అనుమతి లేని 3 నకిలీ పత్తి విత్తనాలు నియంత్రణకు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటుచేసిన టాస్క్ పో ర్స్ టీమ్ లు విస్తృతంగా తనిఖీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎస్.పి.డి.జానకి తో కలిసి నకిలీ విత్తనాల నియంత్రణపై వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీమ్ ల సమన్వయ సమావేశం లో కలెక్టర్ వర్షాకాలం వర్షాకాల ముందస్తు వ్యవసాయ ప్రణాళిక,నకిలీ పత్తి విత్తనాల నియంత్రణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెల కంటే ముందే వర్షాలు పడుతున్నందున వ్యవసాయ పనులు మొదలు కానున్నట్లు తెలిపారు. జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారుగా 75 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేని బిజి 3 నకిలీ పత్తి విత్తనాలు నియంత్రణకు కు పోలీస్, వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీమ్ లు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతి లేని బిజి 3పత్తి విత్తనాలు నిల్వ చేయడం, అమ్మడం, విత్తడం, ఎం.అర్.పి కంటే అధిక ధరకు అమ్మడం చట్ట రీత్యా నేరం అన్నారు. అటువంటి వారిపై 10 సం. ల వరకు జైలు శిక్ష, పి డి.ఆక్ట్ నమోదు తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నకిలీ బిజి 3 పత్తి విత్తనాల వలన భూ సారం దెబ్బ తినడమే కాక వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు.ప్రభుత్వం అందుకే వాటిపై నిషేధం విధించినట్లు తెలిపారు..నకిలీ పత్తి విత్తనాలు చే తయారు చేసిన దుస్తులు ధరిస్తే స్కిన్ క్యాన్సర్ వస్తుందని అన్నారు. మే 24 నుండి 28 వరకు 16 టాస్క్ పోర్స్ టీమ్ లు జిల్లాలో 259 డీలర్ ఔట్ లెట్ లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో గడువు తేదీ దాటిన విత్తనాలు అమ్మినా, నిల్వ ఉంచిన,అనుమతి లేని నకిలీ విత్తనాలు విక్రయించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే 1,19,000 పత్తి విత్తనాలు సరఫరా చేసినట్లు వెల్లడించారు. నాణ్యమైన ప్రభుత్వ అనుమతి గల బిజి2 పత్తి విత్తనాలు మాత్రమే రైతులు లైసెన్స్ ఔట్ లెట్ డీలర్ ల నుండి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ జూన్ మొదటి వారం లో టాస్క్ పోర్స్ టీమ్ లతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెక్ పోస్ట్ ల్లో కూడా గట్టి నిఘా ఉంచి తనిఖీ లు నిర్వహించాలని అన్నారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున నకిలీ పత్తి విత్తనాలు నియంత్రణ చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని, ఎటువంటి సమాచారం ఉన్నా ముందుగా తెలిపితే పోలీస్ శాఖ నుంచి తగిన పోర్స్ పంపిస్తామని అన్నారు. గత సంవత్సరం జడ్చర్ల మండలం గోపులా పూర్ లో 151 కిలోలు,51 కిలోలు నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొని రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం కూడా గొపులా పూర్ లో లక్ష 50 వేల రూ.ల విలువ కలిగిన 30 కిలోలు నకిలీ పత్తి విత్తనాలు మధు సూధన్ రెడ్డి వద్ద స్వాధీనం చేసుకొని చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. 5 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు, డీలర్ ఔట్ లెట్ లను తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అదనపు ఎస్.పి.రాములు, డి.ఎస్.పి.వేంకటేశ్వర్లు, డి.సి.అర్.బి డి.ఎస్.పి.రమణా రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,సి. ఐ లు,ఎస్. ఐ.లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి ప్రారంభమైన వరద

**నాగర్ కర్నూల్, మే 23 ప్రజా జ్యోతి :** ఎగువ కురుస్తున్న వర్షాలకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద వస్తున్నందున గేట్లను లేపి వరద నీటిని వదలడంతో శ్రీశైలం జలాషయానికి వరద ప్రారంభమయ్యింది.ఇన్ఫ్లో 22,509 క్యూసెక్కులు ఔట్ ఫ్లో 7,007 క్యూసెక్కులు కొంసాగుతుందని, పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 817.20 అడుగులు ఉందని, పూర్తి నీటి నిల్వ 215.8070 టీఎంసి లు కాగా వరద ప్రారంభంకావడంతో ప్రాజెక్టు ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం అయినట్లు అధికారులు తెలిపారు.



# ఉన్నత విద్యకు వెళ్లేందుకే డాక్టర్ అఖిల్ రాజీనామా



**నాగర్ కర్నూల్, మే 23 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్. అఖిల్ గురువారం నాడు రాజీనామా చేసి ఉన్నత విద్య అభ్యసించుటకు వెళ్లారు. ఇట్టి విషయంపై పలు దిన పత్రికల్లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఇతరుల వత్తిడి,అసౌకర్యాలవల్ల డాక్టర్ అఖిల్ రాజీనామా చేశారని వచ్చిన వార్తలను ఖండిస్తున్నట్లు డాక్టర్.రఘు అన్నారు. ఫెలోషిప్ హైయర్ ఎడ్యుకేషన్ చేయుటకు డాక్టర్ అఖిల్ రాష్ట్ర రాజధానికి వెళ్లారని,రాజీనామా సమర్పించడంలో ఎలాంటి ఒత్తిడి లేదని ఆయన ప్రత్యేకంగా సూచించారు.పని భారం సౌకర్యాల కల్పన పని ఒత్తిడి ఉందని పలు దిన పత్రికల్లో శు క్రవారం ప్రచురించడం జరిగింది,ఉన్నత విద్య చదివెందుకు రాజీనామా సమర్పణ చేయవలసిన అవసరం ఉంటుందని మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ అర్.రఘు తెలిపారు.వైద్యాధికారులు సిబ్బంది ప్రజల నుండి ఎలాంటి ఒత్తిడి అసౌకర్యం అతనికి కరగలేదని సూచించారు.అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవికి డాక్టర్.అఖిల్ రాజీనామా పత్రాన్ని సమర్పణ చేశారని,ఆ క్రమంలోనే కళాశాల ప్రిన్సిపాల్ ఉన్నత చదువులకు వెళుతున్నందుకు అతని రాజీనామాను పత్రానన్ని అంగీకరించినట్లు ఆమె కూడా తెలిపారు.పలు పత్రికలు ఈ విధంగా వార్తలు రాయటాన్ని డాక్టర్. రఘు ఖండించారు.

## రాజీవ్ యువ వికాసం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతారు:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే23:** రాజీవ్ యువ వికాసం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం రాజీవ్ వికాసం పథకం పర్చేజ్ కమిటీ ఫర్ అల్ కార్పొరేషన్స్, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరు కాగా జిల్లా కలెక్టర్ జిల్లా పర్చేజ్ కమిటీ,డిస్కస్ డిపార్ట్మెంట్ వైస్,డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పర్చేజ్ కమిటీ ఉంటుందని అగ్రికల్చర్ హార్టికల్చర్, పశు సంవర్త శాఖ, ట్రాన్స్పోర్ట్, రిటైల్ షాప్ సర్వీసెస్, కమిటీ ఫర్ మణ్యుఫ్క్చరింగ్,ఫిషరీస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ తదితర శాఖలు కమిటీ ఉన్నాయి అని తెలిపారు.రాజీవ్ యు వికాసం దరఖాస్తుదారులకి ఫైనాన్షియల్ అసిస్టెంట్, గ్రౌండింగ్ తదితర వాటిపై సమావేశం లో సమీక్షా నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ. డి. ఎస్. సి. కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్,యల్. డి. ఎం. విజయ్, జడ్. పి. సి. ఈ. ఓ. మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు.

### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి.



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 23:** శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో డ్రగ్స్ మత్తు పదార్థాల నియంత్రణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ యాంటీ డ్రగ్ కమిటీ పాఠశాలలు.కళాశాలు మెడికల్ కాలేజీలలో ఎవరైనా డ్రగ్స్ మత్తు పదార్థాల వినియోగం రవాణా ఉంటే వారిని గుర్తించాలని. పాఠశాలలు కళాశాలలు మెడికల్ కాలేజీలలో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.గంజాయి సాగు చేయకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంతంలో గంజాయి సాగు చేస్తుంటే నిఘా ఉంచాలని అటవీ శాఖ అధికారికి సూచించారు. పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల రవాణా వినియోగం పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, పాన్ షాప్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీ లు నిర్వహించాలని ఆమె తెలిపారు. మత్తు పదార్థాల బారిన పడిన వారు ఎంత మంది హాస్పిటల్ మెడికల్ కాలేజీ లకు ట్రీట్మెంట్ కోసం వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ ఏరియాలు, మైగ్రేటెడ్ వర్కర్లను ఆటో డ్రైవర్స్ పై నిఘా ఉంచాలని. పాఠశాలలు కళాశాలలు మెడికల్ కాలేజీలు పబ్లిక్ ఉండే ప్రాంతంలో మత్తు పదార్థాల పై పోస్టర్లను ఏర్పాటు చేయాలని. జిల్లాలో కొన్ని రోజుల క్రితం మహబూబ్ నగర్ టౌన్ మోతీనగర్ జడ్చర్ల ప్రాంతాలలో గంజాయి దొరికినట్లు ఎక్సైజ్ శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు ఎస్.పి. రాములు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఎం.ఓ. బాలు యాదవ్, ప్రభుత్వ, ప్రైవేటు కలశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# లీగ్ మ్యాచ్‌లో నాగర్ కర్నూల్ జట్టు విజయం -188 వ్యక్తిగత స్కోర్ సాధించిన నిరంజన్





**నాగర్ కర్నూల్, మే 23 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్,మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ మ్యాచ్లో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు జడ్చర్ల జట్టుపై 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.జడ్చర్ల మినీ స్టేడియంలో శుక్రవారం జరిగిన అండర్ 23 ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెండు రోజుల క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా నాగర్ కర్నూల్ జడ్చర్ల జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరిగింది.నాగర్ కర్నూల్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు గాను 44.3 ఓవర్లలో 293 పరుగులు చేసి పది వికెట్లు కోల్పోయింది. తర్వాత బరిలోకి దిగిన జడ్చర్ల జట్టు 48.1 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌట్ కాగా నాగర్ కర్నూల్ జట్టు 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. నాగర్ కర్నూల్ జట్టులో బ్యాటింగ్ లో ప్రతిభను కనబరిచిన జట్టు కెప్టెన్ నిరంజన్ 126 బంతులలో 188 పరుగులు సాధించి మెన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు.బౌలింగ్ లో నాగర్ కర్నూల్ జట్టుకు చెందిన రాఖి మూడు వికెట్లు,రు గగన్ రెండు వికెట్లు,జస్వంత్ రెండు వికెట్లు, రాంచరణ్ రెండు వికెట్లు తీసుకున్నారు.జడ్చర్ల జట్టులో అక్షయ్ (85)బంతులలో 83 పరుగులు, సంజయ్ 38 పరుగులు,కేతన్ కుమార్ 33 పరుగులు సాధించారు.బాదేపల్లి పెద్దగుట్ట శ్రీ రంగనాయక స్వామి దేవాలయ అధ్యక్షుడు కాల్వ రాధిక రామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ యం ఎ.మన్నాన్,నాగర్ కర్నూల్ కోచ్ సతీష్, జడ్చర్ల క్రికెట్ అకాడమీ కోచ్ మహేష్ బాబు, ముజీబ్ పాల్గొన్నారు.

# భాషా సంస్కృతులను ప్రతిబింబించేలా బోధనలు జరగాలి





### -రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ అనురాధ

**నాగర్ కర్నూల్ మే 23 ప్రజా జ్యోతి :** తరగతి గదిలో భాష,సంస్కృతిని ప్రతిబింబించే బోధన ఉండాలి అంటే,విద్యార్థుల సాంస్కృతిక, భాషా నేపథ్యాలను గౌరవించి, బోధనను వారికి అర్థమయ్యే రీతిలో భాషా పండితులు బోధన తరగతులను అందించాలని భాషా పండితుల రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ అనురాధ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న తెలుగు,హిందీ భాషా పండితుల శిక్షణా తరగతులను ఆమె సందర్శించి, శిక్షణకు హాజరైన భాషా పండితులను ఉద్దేశించి మాట్లాడుతూ మాతృభాషా పై విద్యార్థులు పట్టు సాధించేలా బోధనా పద్ధతులను ఉపాధ్యాయుడు విధిగా నిర్వర్తించాలని భాషా పండితులు తమ బోధనా పద్ధతులను ఆకర్షణీయ వాతావరణం కల్పించుకోవాలని తరుగతి గది బోధనలో భాషా సంస్కృతులను ప్రతిబింబించడం ద్వారా, విద్యార్థులకు తమ భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి,విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. మాతృభాషాలో విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అనుసరించాల్సిన ఆవశ్యకతపై ప్రతి భాషా పండితులు దృష్టిసారించాల్సి ఉంటుందన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో తెలుగు, హిందీ భాషా పండితుల ఆర్పీలు కమలేకర్ నాగేశ్వరరావు, సలీం, యాకూబ్ అలీ,షఫీ,దజ్ఞానేశ్వర్,బాలయ్య, శ్రీనివాసులు గౌడ్, వెంకట్ స్వామి గౌడ్,భాషా పండితుల అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలి

**-డిఇఓ రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, మే 23 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఫిజికల్ సైన్స్, బయో లాజికల్ సైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు జరుగుతున్న వృక్షంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని,దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని,వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం,మౌలిక సైన్స్,గణిత అభివృద్ధి కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని, దీనిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.శిక్షణ పొందేందుకు ఫిజికల్ సైన్స్‌కు చెందిన ఉపాధ్యాయులు 105,బయోలాజికల్ సైన్స్‌కు 106 మొత్తం 211 మంది హాజరైనట్లు కోర్స్ డైరెక్టర్ శోభారాణి తెలిపారు.తరగతుల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మద్దూర్ లో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** మే23:నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో కోయిలకొండ మండలం దమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్య వయసు 42 సంవత్సరాలు ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్దూరులో వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్ నడుపుతూ జీవిస్తూ ఉండేవాడు.అయితే ఇంతకుముందు కోస్గిలో డయాగ్నస్టిక్స్ సెంటర్ పెట్టిన నష్టం వచ్చింది మరియు ప్రస్తుతం మద్దూర్ లో కూడా డయాగ్నస్టిక్ సెంటర్ లో కూడా నష్టం రావడం వలన తాను చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపంతో శుక్రవారం రోజు ఉదయం 9:30 గంటలకు మద్దూరులో తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని యొక్క తమ్ముడు వరద సత్యం యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం గురించి నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది. మృతునికి భార్యా మరియు ఇద్దరూ కుమారులు కలరు.

# మే 25 న నిర్వహించే గ్రామ పాలన అధికారుల పరీక్ష పకడ్బందీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి.



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 23:** మే 25న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చైతన్య హై స్కూల్ (బస్ స్టాండ్ ప్రక్కన) నిర్వహించనున్న గ్రామ పాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణ పై శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణపై డిప్యూటీ నోడల్ ఆఫీసర్ లైజన్ ఆఫీసర్ సీనియర్ మెస్సెంజర్ చీఫ్ సూపరింటెండెంట్ ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ గ్రామ పాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పాలన అధికారుల పరీక్ష మే 25న ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు చైతన్య హై స్కూల్, మహబూబ్ నగర్ నందు జరుగుతుందని, 152 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల పరీక్షను చైతన్య హై స్కూల్, బస్ స్టాండ్ పక్కన, బాబు జాగ్జీవన్ రామ్ నగర్, మహబూబ్ నగర్ లో రాయనున్నట్లు వెల్లడించారు పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాల్ లోకి అనుమతిస్తారని, ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్ష హాల్లోకి అనుమతి లేదని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి అనుమతించ బడరని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, గుర్తింపు కోసం పని చేయుచున్న కార్యా లయ అధికారి జారీ చేసిన ఐడెంటిటీ కార్డు ఆధార్ కార్డ్ తీసుకురావాలి. హాల్ టికెట్ అభ్యర్థి ఫోటోపై సంబంధిత కార్యాలయ సంతకం చేయించుకోవాలని. అభ్యర్థులు మొబైల్, సెల్యులర్ ఫోన్లు టాబ్లెట్లు, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ లేదా ఇతర గాడ్జెట్ లు,. మనికట్టు గడియారాలు వాచ్ కాలిక్యులేటర్లు లాగ్ టేబుల్ లు, వాలెట్లు పర్సులు, నోట్స్ చార్టు ,వదులుగా ఉన్న సీట్లు లేదా రికార్డింగ్ పరికరాలను శరీరానికి లేదా జేబులో కట్టుకొని ఉంచుకునేవి పరీక్ష కేంద్రంలోకి తీసుకు వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు.ముఖ్యంగా మహిళలు హ్యాండ్ బ్యాగులు, జోలాలు, పౌచులు మొదలైన వాటిని తీసుకొని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థులు విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి క్లాక్ రూమ్ నిల్వ సౌకర్యం పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో లేదని తెలిపారు.. అభ్యర్థులు పరీక్ష హాల్లోకి నలుపు.నీలం బాల్ పాయింట్ పెన్నులు, హాల్ టికెట్, ప్రభుత్వం జారీచేసిన ఏదైనా గుర్తింపు కార్డు, ప్రాధాన్యంగా ఆధార్ మాత్రమే తీసుకెళ్లాలని, ఇతర రంగుల పెన్నులు నిషేధించినట్లు ఇంకా జెల్ పెన్నులు ఉపయోగించ వద్దని ఆయన తెలిపారు. అభ్యర్థులు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లే ముందు సమాధాన బుక్ లెట్ ను ఇన్విజిలేటర్ కు అప్పగించాలని తెలిపారు ఒకవేళ అప్పగించనిచో వారి అభ్యర్థిత్వం తిరస్కరించడం తోపాటు క్రిమినల్ చర్యలకు కూడా గురవుతారని ఆయన పేర్కొన్నారు అన్ని సమాధాన బుక్లెట్లను ఇన్విజిలేటర్ సేకరించే వరకు ఏ అభ్యర్థి కూడా పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు పరీక్షల్లోని అభ్యర్థులు పరీక్ష ముగిసిన వెంటనే ఒకేసారి బయలుదేరాలని సూచించారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రం వద్ద,స్ట్రాంగ్ రూం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు సమయానికి చేరుకునేలా టి.జి.అర్.టి.సి అధికారులు బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులు పరీక్ష రోజున నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు పరీక్ష కేంద్రం వద్ద ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ 163ం(144 సెక్షన్) అమలు ప్రకటిస్తూ అర్బన్ తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేయాలని, పరీక్ష కేంద్రం చుట్టూ పక్కల జిరాక్స్ కేంద్రాలు సైబర్ కేఫ్,ఫోటో కాపీ.ప్రింటింగ్ షాప్ లు తెరవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల అభ్యర్థుల సందేహాలు నివృత్తి చేసేందుకు హెల్ప్ లైన్ నెంబర్ 08542 241165 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు. ఆర్.డి.ఓ. నవీన్ మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. కృష్ణ, మహబూబ్ నగర్ రూరల్ తహసీల్దార్ సుందర్ రాజు, డిప్యూటీ నోడల్ ఆఫీసర్ ప్రిన్సిపల్ చైతన్య హై స్కూల్ అనిరుధ్ నటరాజన్, చైతన్య హై స్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 23:** ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి శుక్రవారం నాడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని చెప్పారు. ప్రజాపాలన లో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని,రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 14 వేల ఇందిరమ్మ ఇండ్లు కేవలం మన మహబూబ్ నగర్ నియోజకవర్గానికే వస్తాయని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లను అవమానం చేస్తూ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తానని మోసం చేశారని పది సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం కులమతాలకు పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్.మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి. ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్.నాయకులు శ్రీనివాస్ యాదవ్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రాములు. మాధవ రెడ్డి.హన్మంతు నాయక్. ప్రసాద్ ముదిరాజ్. గోపాల్ .గోవింద్ యాదవ్. ధర్మపూర్ నర్సింహారెడ్డి. పోతన్ పల్లి మోహన్ రెడ్డి ప్రవీణ్ కుమార్.హౌసింగ్ పిడి వైద్యం భాస్కర్. ఎంపిడివో కరుణశ్రీ . గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే23:** బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం విసి హాల్లో డిసిసి సమావేశానికి చైర్మన్గా జిల్లా కలెక్టర్,కన్వినర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ వ్యవహరించారు.ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024%-%25 మార్చి'25తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 2514.18 కోట్లతో వృద్ధి. ఇది వార్షిక ప్రణాళికలో 76.93 శాతం మరియు మే సెగ్మెంట్ సంబందించి 153.92 కోట్లతో 61.04 శాతం ప్రగతి మరియు ప్రదాన్యత రంగానికి 2070 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్ డి ఎం పేర్కొన్నారు.ఈ సమావేశలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రదాన్యత రంగాలయిన అగ్రికల్చర్ , ఎమ్మెస్ ఎం ఈ రంగాలకు త్వరిత గతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడలని బ్యాంకులకు సూచింఛారు. ఈ సమావేశంలో ఆర్బిఐ నుండి ఏజీఎం శ్రావ్య , నాబార్డ్ నుండి డి డి ఎం షణ్ముఖ చారి,ఎస్బిఐ ఏజీఎం రామూర్తి,టి జి బి రీజనల్ మేనేజర్ సత్యనారాయణ,యు బి ఐ నుండి శ్రీ శ్రీనివాస మూర్తి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు పాల్గొని వివిద సమస్యలపై చర్చించి తగు నిర్ణయలు తీసుకున్నారని ఎల్ డి ఎం విజయ్ కుమార్ తెలిపారు.వార్షిక ఋణ ప్రణాళికా 2025-26 గాను 4204.49



కోట్ల ఋణ లక్ష్యం తో ఏసీపి 2025-26 పుస్తక ఆవిస్కారణ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జరిగినది. ఇందులో రైతులకు పంట రుణాలు 2195.07, వ్యవసాయ ఇతర మౌలిక సదుపాయాలకి 1275.87, మొత్తంగా వ్యవసాయ రంగానికి 3470.93, స్వయం సహాయక సంఘాలకు సూక్ష్మ తరహా పరిశ్రమలకు 148, చిన్న తరహా పరిశ్రమలకు 162.30 అనగా మొత్తంగా ఎమ్మెస్ ఎం ఈ రంగానికి 310.30, ఇతర వ్యవసాయేతర రంగాలకు 52.24 ఋణాలు మంజూరు చేయాలని నిర్దేశించారు. అనగా మొత్తం ప్రదాన్యత రంగాలకు 3833.48 కోట్లు వరకు రుణాలు మంజూరు చేయాలని ఋణ ప్రాణాలక నిర్దేశించడం జరిగినది. రాజీవ్ యువ వికాసం ఫ్లాగ్షిప్ ప్రోగ్రాం ఉన్నందున బ్యాంక్ వాళ్ళు సహకరించలని కోరిన కలెక్టర్.



## ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలి

**నాగర్ కర్నూల్, మే 23 ప్రజా జ్యోతి :** ప్రతి పౌరుడు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని బిజినపల్లి ఎస్.ఐ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం బిజ్నపల్లి మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి మూడు డివిజన్ల లోని 12 మండలాలకు సంబంధించిన ఆంగ్ల ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్తంతర శిక్షణ ముగింపు కార్యక్రమం లో స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాల న్నారు. ఫోక్సోచట్టం, బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్, ఉమెన్ ట్రాఫికింగ్ వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్కూలు ప్రారంభం నుండే విద్యార్థులకు ఆంగ్లంపై మంచి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ సయ్యద్ అలీ,రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** మే23:నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని మోమినపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి అధికారులు ముగ్గు వేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మద్దూర్ మండలంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి ఎవ్వరు కూడా అధైర్య పడద్దని అన్నారు.నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని తెలిపారు.పేదవాడి సొంత ఇంటి కల నిజం చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి మోమినపూర్ గ్రామం తరుపున ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ,పంచాయతీ సెక్రటరీ,మా గ్రామ పెద్దలు మరియు యువకులు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,నాయకులు,తదితరలు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు:డియమ్ సైదులు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే23:** ప్రజల కొరకు సరఫరా అయ్యే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డి యమ్ సైదులు హెచ్చరించారు.శుక్రవారం నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం అప్పారెడ్డిపల్లి లోనీ ఒక ఇంటిలో అక్రమంగా నిలువ ఉంచిన 50 క్వింటాల్స్ బియ్యంను సీజ్ చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు డి.యమ్ సైదులు కాలప్ప పోలీసు సిబ్బంది ఇంటిపై దాడులు చేసి బియ్యం పట్టుకోవడం జరిగింది.



# ఉగ్ర స్థావరాలపై.. భారత సైన్య తాండవం

**ఆపరేషన్ సింధూర్ విజయంతో ప్రపంచ దేశాలకు సత్తా చాటిన భారత సైన్యం**

**అచ్చంపేట పట్టణంలో ఘనంగా తిరంగా యాత్ర ర్యాలీ**

**అన్ని పార్టీలతో పాటు కులాసంఘాలకతీతంగా పాల్గొన్న ప్రజలు**

**భారతదేశపు పై ఉగ్రవాదులు దాడి చేస్తే, సహించేది లేదు : బిజెపి పార్టీ శ్రేణులు**




**నాగర్ కర్నూల్ మే 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** పాకిస్తాన్ ప్రాంతంలోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం విలయ తాండవం చేసి ఉగ్రవాదులను అంతం చేయడం జరిగిందని బిజెపి శ్రేణులు పేర్కొన్నారు. శుక్రవారం ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం ద్వారా అచ్చంపేట పట్టణ కేంద్రంలో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలతో పాటు కులాసంఘాలు వివిధ వృత్తుల సంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి ఈ ర్యాలీ ప్రధాన రహదుల గుండా నినాదాలు చేసుకుంటూ జై భారత్ మాతాకీ జై అంటూ,పాకిస్తాన్ ఖబర్దార్ భారత్ జోలికి వస్తే, మా ప్రతాపం చూపిస్తామని ర్యాలీ నెహ్రూ చౌరస్తా వరకు కొనసాగింది . ఈ సందర్భంగా నాయకులు




మాట్లాడుతూ భారతదేశానికి జోలికొస్తే, ఉగ్రవాదులను విడిచి పెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు, అదేవిధంగా భారత దేశ సైనికుల వీరత్వాన్ని స్మరించుకుంటూ, ఆపరేషన్ సింధూరం విజయంపై హర్షం వ్యక్తం చేశారు, అంతకుముందు రిటైర్డ్ ఆర్మీ జవాన్లకు టీచర్లకు మహిళా సంఘాల నాయకులకు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోతుగంటి రాములు నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్, రైల్వే బోర్డు నెంబర్ ధర్మానాయక్, పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండికారి బాలాజీ, ముక్తాల రేణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ బిజెపి నాయకుడు గంగిశెట్టి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ రావు మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకమ్మ, వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు మేధావులు పాల్గొన్నారు

## అత్యాచారం కేసును చేదించిన నాగర్ కర్నూల్ పోలీసులు

**నాగర్ కర్నూల్, మే 23 ప్రజా జ్యోతి :** అత్యాచారం చేసిన కేసును ఛేదించినట్లు సి ఐ కనకయ్య తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య వివరాలు వెల్లడించిన బివరాలిలా ఉన్నాయి. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన కావలి శాంతమ్మ(56) ఫిబ్రవరి 12 న, అత్యాచారానికి గురై మృతి చెందింది.ఎస్సై గోవర్ధన్ ఆధ్వర్యంలో టీం ఏర్పాటు చేసి సీసీ కెమెరా ఆధారంగా తాడూరు మండలం పాపగల్ గ్రామానికి చెందిన గోవిందు రాములు అనే వ్యక్తిని గుర్తించారు. రెండు నెలల నుంచి అతని నుంచి వివరాలు సేకరించగా




గురువారం తిమ్మాజిపేట మండలంలోని నేరేళ్లపల్లి గ్రామానికి వచ్చాడని సమాచారం అందడం తో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. ఇతనికి 10 సంవత్సరాల క్రితం భార్య వదిలేసి వెళ్లడంతో చెత్త కాగితాలు ఏరుకుంటూ వచ్చిన డబ్బులతో మందు తాగేవాడు.జిల్లా కేంద్రంలోని ఓ వైన్స్ ముందు ఉన్న శాంతమ్మను ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగానికి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేసి చంపేశాడు.నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు సి ఐ కనకయ్య తెలిపారు.ఈ కేసులో నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్,తాడూరు ఎస్సై గురు స్వామి, కానిస్టేబుళ్లు భీముడు,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నాగర్ కర్నూల్, మే 23(ప్రజా జ్యోతి : రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలనీ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం చిన్న ముద్దునూరు గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ గోడౌన్ వద్ద గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తెలకపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షణ చేసి తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు జరపడం ట్యాగ్ చేసి మిల్లులకు తరలిస్తున్న తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న వసతులను, ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్,రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యాన్ని తరలించే విధానంపై పౌరసరఫరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతుందని, అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి లారీలను అదనంగా సమకూర్చుకొని,



కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉంచామని చెప్పారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని ధాన్యాన్ని తరలించాలన్నారు. జిల్లాలోని మొత్తం 222 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరిస్తున్నట్లు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో ఈ వారంలోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడే టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని. రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలి అని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జకీర్ అలీ, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,ఉన్నారు.

## కాళ్ల కృత్యాలు తీసుకోవడానికి వెళ్లి చెరువులో పడి మహిళా మృతి.



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 23: కాళ్ళ కృత్యాలు తీసుకోవడానికి వెళ్లి అమ్మాపూర్ తండాలో ఉన్న చెరువులో పడి మహిళా మృతి చెందినట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హన్వాడ మండలం ముదిమొక్కం గ్రామానికి చెందిన బుడ్డ భాగ్యమ్మ(45) %ఎ/శ్% లేట్ భీమయ్య కులము ఎస్సీ ఈరోజు ఉదయం కూలి పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి మధ్యాహ్నం సమయంలో కాళ్ల కృత్యాలు తీసుకోవడానికి వెళ్లి అమ్మాపూర్ తండాలో ఉన్న చెరువులో కాలుజారి ప్రమాదవశత్తు చెరువులో పడి చనిపోయినట్లు ఆయన తెలిపారు. ఆమె కుమారుడు బుడ్డ కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదని తన కుమారుడు తెలిపాడని ఎస్సై అన్నారు.

## రక్షక దళాలకు అభినందనలు

**-ఆపరేషన్ సిందూర్ పై ర్యాలీ**

నాగర్ కర్నూల్, మే 23 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆపరేషన్ సిందూర్ లో భాగంగా తిరంగా పతకాలతో ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో త్రివిధ దళాల చిత్రపటాలు ఏర్పాటు చేసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడికిల్ల శ్రీనివాస్ అధ్యక్షతన రక్షణ దళాలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ మాట్లాడుతూ పాకిస్తాన్ టెర్రరిస్టులకు బుద్ధి చెప్పే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేయడం జరిగిందని,ఇందులో భాగస్వాములైన భారత త్రివిధ దళాల సైనికులకు సంఘీభావం తెలిపేందుకు అమరవీర జవానులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు దేశవ్యాప్తంగా తిరంగ యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా నిర్వహించే ఈ యాత్రకు పార్టీల జెండాలతో కాకుండా,జాతీయ జెండాలతో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ముమ్మాటికి పాకిస్తాన్ టెర్రరిస్ట్ దేశమే అని,దేశంపై దండయాత్ర చేసే వారిని కాకుండా వారికి మద్దతు ఇచ్చే వారికి కూడా బుద్ధి చెప్పే విధంగా భారత సైన్యం వ్యవహరించిందని,ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెర్రరిజం పై మాత్రమే దాడులు చేసి 9 వైమానిక స్థావరాలను, 11 సైనిక స్థావరాల ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడికిల్ల శ్రీనివాసులు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, గంగోజీ, సైదులు,శ్రీకాంత్, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యత్తు ఉంది.

తాండూర్ మే 23 ప్రజా జ్యోతి: తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం గా భావించి 29న నిర్వహించే మెగా జాబ్ మేళకు నిరుద్యోగ యువత భారీగా తరలిరావాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత కోసం ఈ నెల 29న నిర్వహించే "మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాండూరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి మెగా జాబ్ మేళా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణ శివారులోని వినాయక కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాకు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ జి యం యం ఆధ్వర్యంలో దాదాపు 50 కంపెనీలు పాల్గొంటారని చెప్పారు. ఇందులో సుమారు 10వేల ఉద్యోగాలు రానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకులవలే కాకుండా నిరంతరం తాండూరు నియోజకవర్గం ప్రజల కోసం యువత కోసం శ్రమిస్తున్న ఏకైక నాయకుడిగా ముందుకు నడవాలన్నదే తన ముందున్న లక్ష్యమన్నారు. ముఖ్యంగా ఎస్ఎస్ సి ( పదవ తరగతి పాస్), ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ చదివిన నిరుద్యోగులు ఈనెల 29న జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి నిరుద్యోగులు వచ్చే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. గతంలో కూడా పరిగి పట్టణంలో 3వేల మంది ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగ యువకులకు బీఎంఆర్ కోచింగ్ సెంటర్ ద్వారా 100 రోజులు మంచి ఫ్యాకల్టీతో కోచింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. గత రెండు నెలల క్రితం ఫాక్స్ కాన్ కంపెనీ వారితో తాండూరు క్యాంప్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీ నాయకులు, అన్ని వ్యాపార, కుల సంఘాల నాయకులు గ్రామాల్లో మెఘా జాబ్ మేళా విషయం యువతి, యువకులకు వివరించి విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలి

**-మావోయిస్టు జాతీయ కార్యదర్శి మృతిపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలి**

**-నంబాల కేశవరావుది**

**బూటకపు ఎన్కౌంటర్! -ఆదివాసులపై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేయాలి**

**-కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**



తాండూర్ మే 23 ప్రజా జ్యోతి : ఆపరేషన్ కగారు పేరుతో దాదాపు 500 మందికి పైగా ఎన్కౌంటర్ల పేరుతో మారణ కాండ సృష్టిస్తూ దేశంలో రాజ్యాంగపు హక్కులను కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వం వెంటనే కాల్పులను ఆపివేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కాయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో అబూజ్ మడ్ అడవుల్లో ఇప్పటికే ఆపరేషన్ కగార్ పేరుతో 28 మంది అమాయక ఆదివాసీలను, మావోయిస్టు సానుభూతి పరులంటూ అత్యంత క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తపరిచారు. గురువారం సాయంత్రం మావోయిస్టు జాతీయ కార్యదర్శి కేశవరావును ప్రాణాలతోనే పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ చేసినట్లు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవి సంపదను ఇతర దేశాలకు తరలించడంలో భాగంగానే ఆదాని, అంబానీలకు మూకుమ్మడిగా అడవిని, అడవిలో ఉన్న సంపదలను కట్టబెడుతున్నారని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్, కొండగావ్, జిల్లాలతో పాటు తెలంగాణలో కర్రెగుట్ట తదితర అడవులను జల్లెడ పట్టి ఆదివాసీలను హత మార్చుస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



## నత్త నడకన సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**తాండూర్ మే 23 ప్రజా జ్యోతి :** తాండూరు మండలంలోనే ఆదర్శ( పైలెట్ ) గ్రామంగా ఎంపిక చేసిన చెన్ గేష్ పూర్, కోణాపూర్ గ్రామాల్లోని పేదల కోసం ప్రభుత్వం 144 ఇండ్లను మంజూరు చేస్తూ ఆదర్శ( పైలెట్) గ్రామంగా ఎంపిక చేసింది. దీంతో ఇండ్ల నిర్మాణం చేయడంలో హౌసింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ముందు రావడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామానికి చెందిన బి లక్ష్మి భర్త కిష్టప్ప బెస్మిట్ వరకు నిర్మాణం చేయడంతో మొదటి విడతగా బిల్లు రూ లక్ష రూపాయలు రావడం జరిగిందని చెప్పారు. అలాగే భాగ్యమ్మ, శ్రీలత, కుడుముల లక్ష్మి, కుర్వ నరసమ్మ, కుర్వ భాగ్యమ్మ, కాశప్ప కురువ గోవిందు, గొల్లపల్లి లక్ష్మి, నర్మద, శ్రీశైలమ్మ మణెమ్మ, లకు బేస్ మిట్ బిల్లులు రావలసి ఉంది. పైలెట్ గ్రామం కావడంతో హౌసింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ ఉంటేనే ఇండ్ల నిర్మాణం పనులు సాగుతాయని పలువురు చెప్తున్నారు.

## పుస్తె మెట్టాలు కానుకగా అందించిన బివిజీ ఫౌండేషన్



**తాండూర్ మే 23 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణం మల్రెడ్డిపల్లికి చెందిన అశోక్ కుమారుడు రాకేష్ కుమార్, మాధవిల వివాహ మహోత్సవ శుభకార్యానికి వెళ్లిన బీవీజీ ఫౌండేషన్ చైర్పర్సన్ సునీత సంపత్ నూతన దంపతులకు పుస్తే మెట్టెలు కానుకగా అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజి ఫౌండేషన్ స్థాపించిన నాటినుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే అనేక మంది పేదలకు సహాయం అందించామని చెప్పారు. పెళ్లి వేడుకలలో పాల్గొని నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.తన కుటుంబం ఎన్నటికీ మరిచిపోని సహాయం అందించిన బివిజి ఫౌండేషన్కు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అలంకార్ శ్రీనివాస్,తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వద్దే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమంలో మహిళా సంఘాల పాత్ర

**కొడంగల్ మే 23 ప్రజా జ్యోతి న్యూస్:** శుక్రవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కొడంగల్ ఏరియా అభివృద్ధి కార్యాలయం లో గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమం-మహిళా సంఘాల పాత్ర అనే ప్రత్యేకమైన కార్యక్రమం పై రాష్ట్ర పేదరిక నిర్మూలన సేర్ప్ సంస్థ ముఖ్య కార్యదర్శి (%జబుూ - రాజుూ%) శ్రీమతి. దివ్య దేవరాజన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. సమావేశానికి హాజరైన కొడంగల్ మండల మహిళా సమాఖ్య మరియు వికారాబాద్ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను ఉద్దేశించించి శ్రీమతి దివ్య మాట్లాడుతూ గ్రామ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో సి ఆర్ పి %జుూ% ల సహకారం తో అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించాలని,వారిని పేదరికం నుండి బయటకు తీసుకు రావడానికి కావలసిన సహాయసహకారాలు అందించాలని, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం లో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఎలాంటి పైరవీలకు, అవకతవకలకు తావులేకుండా నిజమైన పేదలకు న్యాయం జరిగేలా ఈ కార్యక్రమాన్ని గ్రామ ఐక్య సంఘాలు, మండల మహిళా సమాఖ్య వారు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు శ్రీ ప్రతీక్ జైన్ , సబ్ కలెక్టర్ శ్రీ ఉమా శంకర్ , అడిషనల్ కలెక్టర్ శ్రీ సుధీర్ , , జిల్లా మహిళా




సమాఖ్య అధ్యక్షులు జానకి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు అంజమ్మ , %ణ ణ=ణూ% శ్రీనివాస్ , %జుూ జూ% రజిత , , %+ఞూ కోవ్వ్ గాతీశ్రీశ్రీఖ్ఎ జకీశీతీఎఱఅఖ్శీతీ% జయరాం , రవీందర్ రావు , %జుూ బూవీం% రామ్మూర్తి , శ్రీనివాస్ , %=వీ% ఉదయ కుమారి , %+ఞూ% జిల్లా కోఆర్డినేటర్ గోనె రవి , మండల కోఆర్డినేట్ భూపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొడంగల్ మండలం అంగడి రాయచూరు గ్రామంలో మహిళా శక్తి కుట్టు కేంద్రంను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించి తగు సూచనలు చేశారు.

## తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇష్టరాజ్యం!

**తాండూర్ మే 23 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత 15 రోజులుగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరూ ఇన్చార్జి సబ్ రిజిస్టర్ లు చేసిన ఘనకార్యం అంతా కాదు. . గత 15 రోజుల క్రితం తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ సబ్ రిజిస్టర్లుగా ప్రభుత్వం ఇద్దరు అధికారులను నియమించడంతో ఇదే అదునుగా భావించిన ఆ అధికారులు అర్ధరాత్రి వరకు కూడా రిజిస్ట్రేషన్ లను కొనసాగించారు. ఒక్కో ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం అదనంగా రూ10 వేల నుంచి రూ 20 వేల వరకు డబ్బులు వసూలు చేసిన అధికారులు ఎంచక్కా రాత్రి 10 గంటల వరకు కార్యాలయంలో విధులు నిర్వహించి హడావుడి చేశారు. ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లకు కూడ ఓ పేరుగాంచిన రియల్ ఎస్టేట్ వ్యాపారి డబ్బు ఆశ చూపి పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ లు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం 15 రోజుల్లోనే దాదాపుగా 4 వందల నుంచి 500 ల ప్లాట్లకు పైగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ముడుపుల కోసం కక్కుర్తి పడ్డ ఇంచార్జి సబ్ రిజిస్టర్లు రాత్రి 10 గంటల వరకు కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం కొన్ని సర్వే నంబర్ల లోనే ఒకే రోజులో భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు పూర్తి డాక్యుమెంట్లు సిద్ధం చేశారు.




ఉన్నత అధికారులు గుర్తించి ఆ ఇద్దరిపై చర్యలు తీసుకో నున్నట్లు సమాచారం వినిపిస్తుంది. అయితే ప్రభుత్వం మాత్రం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. గత 15 రోజుల్లోనే చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ప్రభుత్వం నిలిపివేసి పక్కన పెట్టినట్లు సమాచారం. అధికార దుర్వినిగానికి పాల్పడిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ లలో ఒకరిని సస్పెండ్ చేసినట్లు మరో సబ్ రిజిస్టర్ పై ఉన్నత అధికారులు దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. దీంతో గత కొన్ని రోజుల నుంచి తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్చార్జి రిజిస్టర్ గా పనిచేస్తున్న ఓ ఉద్యోగిని తప్పించి 15 రోజుల్లోనే మరోఇద్దరు సబ్ రిజిస్టర్లను నియమించడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కలిసిన ముడికే పరశురాములు యాదవ్

**నంగునూరు( ప్రజా జ్యోతి:** నంగునూర్ మండలం నర్మేట గ్రామానికి చెందిన ముడిక పరశురాములు యాదవ్ ఇటీవల జరిగిన ఫంక్షన్ హాల్ కార్యవర్గ ఎన్నికల లో సిద్దిపేట శ్రీ కృష్ణ యాదవ సంఘం ఫంక్షన్ హాల్ డైరెక్టర్ గా ఎన్నిక కావటం జరిగింది. కార్యవర్గ ఏర్పాటు లో భాగంగా శుక్రవారం



రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు ముడిక పరశురాములు కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువ తో సత్కరించడం జరిగింది

## అకాల వర్షాలతో స్పిన్నింగ్ మిల్ గోడ ధ్వంసం

### కార్మికులకు తప్పిన ప్రాణాపాయం



వర్గల్ మండలం తునికి మక్తా శివారులో శ్రీ సీతారామ స్పిన్నింగ్ మిల్లు కాంపౌండ్ వాల్ అకాల వర్షాలకు ధ్వంసం కాగా, కార్మికులకు ప్రాణాపాయం తప్పింది. స్పిన్నింగ్ మిల్లులో వందలాదిమంది కార్మికులు పనిచేస్తుండగా, వర్షం ప్రారంభ మవడంతో కాంపౌండ్ వాల్ సమీపాన నిలిచారు. అయితే వర్షం తీవ్ర రూపం దాల్చడంతో వారు అక్కడి నుండి సురక్షిత ప్రాం తాలకు అప్పుడే గోడ కూడడంతో ప్రాణాపాయం తప్పింది. సుమారు 150 మీటర్ల గోడ ధ్వంసం కాగా, ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం వరం



### యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్

**రాయపోల్ మే 23 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఈ పథకం యువతకు సువర్ణ అవకాశంగా ఉపయోగపడుతుందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బ్యాంకు సిబిల్ స్కోర్ ఉన్నవారికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని నిరుద్యోగ యువత కొంత గందరగోళానికి గురికావడం జరిగిందని, ప్రస్తుతం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ కి సంబంధం లేకుండానే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మండలంలోని ఎంపీడీవో అలాగే బ్యాంక్ అధికారులతో మాట్లాడడం జరిగిందని యువతకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిబంధనల ప్రకారం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలవాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజా పాలనలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, నాయకులు దుర్గ ప్రసాద్,చందు, యాదగిరి, మల్లేష్,నరేష్ కొత్తపల్లి నవీన్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ విజయలక్ష్మి



**మోమిన్ పేట్. మే 23. (ప్రజాజ్యోతి):** గ్రామంలో అవసరమైన సదుపాయములు కల్పించడం కోసం ప్రతి రోజూ పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మోమిన్ పేట మండలం దుర్గం చెరువు గ్రామంలో పర్యటించిన ఆమె మాట్లాడుతు పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిదీపాలు, మురుగు కాల్వలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండి చూసుకోవాలని, గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ చేస్తూ అందరికీ అందుబాటులో ఉండి ప్రతి పనిని చూసుకుంటు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డు లేవు. గ్రామంలో ఉన్నది ఒకటే రికార్డు. అన్ని సమస్యలు దాంట్లోనే పరిష్కారం లేని రికార్డులను ఎలా పరిశీలించాలి ప్రతి రికార్డులను ఎప్పటికప్పుడు పూరించి అందుబాటులో ఉంచాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ప్రణీత్ కుమార్, పంచాయతి సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ నాయకుడికి ఘన నివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

**చిన్నకోడూర్, మే 20 (ప్రజాజ్యోతి):** మండల పరిధి చంద్లపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమ్ముగల్ల లక్ష్మణ్ హార్ట్ ఏటాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు మీసం. మహేందర్ తో కలిసి చంద్లపూర్ లక్ష్మణ్ నివాసంకు వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హరికృష్ణ మాట్లాడుతూ బాధిత కుటుంబనీకి అన్ని వేళల అండగా ఉంటానన్నారు. అనంతరం భౌతిక కాయనికి పార్టీ జెండా కప్పి పూల మాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మహేందర్,సాంబమూర్తి, శ్రీనివాస్, ప్రవీణ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు నముండ్ల వినోద్, ఫిషర్ మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ,సీనియర్ నాయకులు, హరిబాబు, భాస్కర్ గౌడ్, కనకయ్య, శ్రీకాంత్, రాజు,రాజు, కర్రె మధు, గొట్టిపర్తి చందు, ఎల్లయ్య, పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డిని కలిసి శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపోల్ మే 23 ప్రజా జ్యోతి:** రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. మంత్రి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, కాంగ్రెస్ నాయకులు పంజాల రవి గౌడ్, పంజాల నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## కోహెడ నూతన తహసిల్దార్‌గా సమీర్ అహ్మద్ ఖాన్ బాధ్యతలు స్వీకరణ

**కోహెడ, మే 21 (ప్రజా జ్యోతి):** కొహెడ మండలానికి నూతన తహసిల్దారుగా సమీర్ అహ్మద్ ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ తహసిల్దార్ దేవేంద్ర పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా, సమర్థంగా సేవలందించేందుకు కట్టుబడి ఉన్నాను అని తెలిపారు. సీనియర్ సహాయకుడు రాములు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని స్వాగతం పలికారు.

## ఎస్సీ ఎస్టీ చైర్మన్ ను కలిసిన డీబిఎఫ్ నాయకులు

**చిన్నకోడూర్,మే23(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ సమస్యలపై అత్యాచారాల పైన స్పందించి పరిష్కారాలు చేస్తున్నటువంటి. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి. వెంకటయ్య ను సాల్వలతో సన్మానించారు. డిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల శంకర్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్, నాయకులు తిరుపతి, సమాజంలోని అణుచువేత అత్యాలు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాష్ట్రంలోని జరుగుతున్న హత్యలను తీవ్రంగా పరిశీలించే దిశలో కృషి చేస్తున్నందుకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి. వెంకటయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.



## రాణే కంపెనీ యూనియన్ అధ్యక్షులు బిక్షపతి దంపతులకు తలంబ్రాలు

**గజ్వేల్ మే 23 ప్రజా జ్యోతి:** భద్రాచల రామయ్య కళ్యాన ముత్యాల తలంబ్రాలు, కళ్యాన శేషవస్త్రాలను శుక్రవారంనాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని రాణే కంపెనీ యూనియన్ అధ్యక్షులు దువ్వల బిక్షపతి స్వప్న దంపతులకు తలంబ్రాలు పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మా చేతులతో ఒలిచిన గోటి తలంబ్రాలు రామకోటి రామరాజు గారు భద్రాచల కళ్యాణంలో అందజేసి తిరిగి భద్రాచల కళ్యాన అనంతరం రామయ్య తలంబ్రాలు మా ఇంటికి తీసుకు రావడం సంతోషంగా ఉందని భక్తులు తమ ఆనందాన్ని తెలిపారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

**కోహెడ, మే 23 (ప్రజా జ్యోతి):** కోహెడ మండల కేంద్రంలో జరుగుతున్న ఐదు రోజుల కెపాసిటీ బిల్డి టూ ప్రైమరీ టీచర్స్ శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో వినూత్న పాఠశాల విధానాలను ప్రవేశపెట్టే క్రమంలో, గ్రామ ప్రజలు మరియు తల్లిదండ్రుల్లో విద్యపై చైతన్యం కలిగించడంతోపాటు, పిల్లల పాఠశాల నమోదును గణనీయంగా పెంచేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు నిత్యం నూతనతను అలవర్చుకొని, విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్యాలను అందించేందుకు కృషి చేయాలని, తద్వారా పాఠశాల పట్ల విశ్వసనీయత పెరిగేలా చూడాలని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి పాఠశాలలో సాంకేతికత ప్రాధాన్యత పెరిగే నేపథ్యంలో, (ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ), ఆధారిత తరగతులపై అవగాహనను పెంచుకోవాలని విద్యాధికారి ఆకాంక్షించారు. అలాగే, గ్రామాలలో నిరక్షరాస్యత నిర్మూలనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పద్మయ్య, రిసోర్స్ పర్సన్లు, మండల వనరుల కేంద్ర సిబ్బంది, ప్రాథమిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కోహెడ ప్రభుత్వ హాస్పిటల్‌లో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి

**కోహెడ, మే 23(ప్రజా జ్యోతి):** ఉదయం మాత్రమే వైద్యం సాయంత్రం ఐదు దాటితే ఖర్చే వైద్యం! ఇదే పరిస్థితి ప్రస్తుతం కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో నెలకొన్నదని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని కోహెడ హాస్పిటల్‌లో 24 గంటల వైద్యసేవలు అందుబాటులో ఉండేలా వెంటనే వైద్యులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. వారిద్వారా వివరించబడిన అంశాల ప్రకారం, కోహెడతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు సాయంత్రం 5 గంటల తరువాత అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేవు. పాము, తేళ్ల కాట్లు, కుక్కల విష కాటుకి గురయ్యే ప్రమాదాలు వర్షాకాలంలో అధికంగా సంభవించే పరిస్థితుల్లో, ప్రజలు 30-40 కిలోమీటర్ల దూరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఎదుర్కొంటున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది అన్యాయమయ్యే పరిస్థితి. ప్రభుత్వ



వైద్యం అందుబాటులో ఉండకపోవడం వల్ల ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారు అని ఖమ్మం వేంకటేశం పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా, కోహెడ హాస్పిటల్‌లో తక్షణం టీకాలు, మెడిసిన్ స్టాక్‌లను అందుబాటులో ఉంచాలని, అవసరమైన మెడికల్ స్టాఫ్‌ను నియమించాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులను కూడా కోరినట్టు తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, కోహెడ హాస్పిటల్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి 24 గంటల వైద్యసేవల కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాం అని ఖమ్మం వేంకటేశం స్పష్టం చేశారు.

## మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన

**హుస్నాబాద్, మే 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అడ్వాన్స్ సప్లమెంటరీ రాయడానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి శుక్రవారం షీటీం బృందం తోకలిసి హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత,



సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన వారిలో హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## విశ్వకర్మల అభినందన సభ విజయవంతం చేయాలి

### పట్టణంలో అభినందన సభ కరపత్రం ఆవిష్కరణ

**హుస్నాబాద్, మే 23 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఆచార్య శ్రీ రాచమల్ల పున్నమాచార్యుల క్రుషి ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన విశ్వకర్మీయులకు ఎల్ టి 4వ కేటగిరీ 10 హెచ్ పి నుండి 25 హెచ్ పి వరకు పెంచినందుకు ఈనెల 28న హన్మకొండలోని భద్రకాళీ దేవాలయం ప్రక్కన గల కీర్తి గార్డెన్ నంద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి వర్గానికి, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ టీఎస్ ఎన్ పిడిసిఎల్ వారికి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ సమాజం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం, గ్రామంలో ఉన్న ప్రతి విశ్వకర్మ సోదరులు స్వచ్చందంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి అభినందన సభ సమావేశంను విజయవంతం చేయాలని కోరారు. అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర సహయ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో అభినందన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు ఎగ్గోజు సుదర్శనాచారి, పట్టణ అధ్యక్షుడు చల్లూరి నాగభూషణం, సంఘ సినియర్ నాయకులు ఎగ్గోజు దామోదర్ చారి, పోలోజు శ్రీకాంత్ చారి, ఓగ్గోజు వేంకటేశ్వర్లు చారి, ఉల్లి స్వామి, పోలోజు జనార్ధనాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లికి వేళ్లివస్తుండగా తండ్రీకొడుకులకు ప్రమాదం

### ప్రమాదంలో గాయపడిన తండ్రి మృతి

### వికలాంగుడిగా మారిన కుమారుడు

### కుటుంబంలో నిండిన విషాదఛాయలు



**రామయంపేట, ప్రజా జ్యోతి, మే 23:** బంధువుల ఇంటికి పెళ్ళికి మెదక్ జిల్లా గుమ్మడిదలకు వెళ్లి వస్తున్న తండ్రి కొడుకులు 18 వ తారీకున బైక్ పై వస్తున్న వీరికి రామంతపూర్ వద్ద ఎదురుగా వస్తున్న డాక్టర్ ఢీకొట్టడంతో కుమారుడు నగేష్ కు ఒక చేయి పూర్తిగా దెబ్బతింటుందో పాటు కాలు చేతులు తీవ్రంగా గాయపడ్డాయి నగేష్ తో వస్తున్న తండ్రి దేశాయ్ పేట నర్సింలు తలకు బలమైన గాయాలు తగ్గడంతో అతని కూడా హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు కానీ తీవ్ర గాయాలు కావడంతో నరసింహులు 23వ తేదీన శుక్రవారం మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అల్లుకున్నాయి కొడుకు తీవ్ర గాయాలపాలై తండ్రి మృతి చెందడం పట్ల పట్టణంలోని పలువురు సానుభూతి వ్యక్తం చేశారు నర్సింలు శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు విధి ఆడిన నాటకంలో వారి కుటుంబానికి జరిగిన ప్రమాదం పట్ల పలువురు వ్యక్తం చేస్తున్నారు.



## రాందాస్ గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తాటి వెంకటేశం

**కొడిపల్లి ప్రజా జ్యోతి మే 23:** చిలిపి చెడ్ మండల పరిధిలోని రాందాస్ గూడ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు సంఘం అధ్యక్షునిగా తాటి వెంకటేశం ఉపాధ్యక్షులుగా సున్నం రవి కార్యదర్శిగా చింతాటి దామోదర్ క్యాషియర్ తాటి రాజు, తాటి గోపాల్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను పరిశీలించిన డీఈవో రాధా కిషన్



**కొడిపల్లి ప్రజా జ్యోతి మే23 :** మండలంలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి మెదక్ జిల్లా డీఈవో రాదా కిషన్ పరిశీలించారు ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ టీచర్లందరూ తప్పకుండా ఈ విద్యా సంవత్సరము నుండి నాణ్యమైన విద్యను బోధించాలని చెబుతూ అందుకు అనుగుణంగా ప్రతి టీచర్ కూడా పీరియడ్ ప్లాన్లు తయారు చేసుకోవాలని కచ్చితంగా ప్రతిరోజు క్లాస్ రూమ్ లోకి పీరియడ్ ప్లాన్ తో వెళ్లాలని సూచించారు. ఒకరు,లేక ఇద్దరు, ముగ్గురు, నలుగురు టీచర్లు ఉన్న దగ్గర ఏ విధంగా ప్లాన్ చేసుకోవాలో చెప్పడం జరిగింది. అందరూ లెసన్ ప్లాన్లను వేసవికాలం సెలవులలో తయారు చేసుకోవాలని అదేవిధంగా ఆదివారాలు రెండవ శనివారాలలో ఇతర సెలవు రోజులు వచ్చినప్పుడ తప్పకుండా లెసన్ ప్లాన్ లు తయారు చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజ్, కోఆర్డినేటర్ ఆంజనేయులు, సిఆర్పీలు,సెంటర్ బోధన ఆర్పీలు రమేష్, మహిపాల్, మహేష్,గోవింద్ నవాజొద్దిన్,స్రవంతి, మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి పనులను పట్టణంలో వేగవంతం చేయాలి

**హుస్నాబాద్, మే 23 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి, షాపులలోకి నీళ్ళు వచ్చిన ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పట్టణంలో పలు ప్రాంతాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలు మల్లెచెట్టు చౌరస్తా, అనభేరీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, సిద్దిపేట రోడ్డు, పోతారం రోడ్డు వద్ద నాళాలను కల్వర్టు లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పెండింగ్ డ్రైనేజీ పనులు ఆలస్యం వల్లే రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లు, షాపులోకి నీళ్లు చేరయన్నారు.పాత డ్రైనేజీ నాళాలు మూసుకుపోవడం జాతీయ రహదారి పనుల్లో డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయని డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.పట్టణంలో వర్షం కురిసినప్పుడు ఇబ్బందులు రాకుండా ఉండడానికి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట జాతీయ రహదారి పనుల్లో పట్టణంలో పనులు వేగవంతం చేయాలి స్థానికులు సహకరించాలన్నారు. పట్టణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల డ్రైనేజీ కనెక్టివిటీ పూర్తి కాకపోవడంతో హుస్నాబాద్ లో వర్ష ప్రభావంతో ఇళ్లలోకి షాపులలోకి నీళ్ళు పోయాయన్నారు. సాయంత్రం లోపు అన్ని కాలువలు నుండి నీళ్ళు పోయేలా క్లియర్ చేస్తున్నాం అన్నారు. ఇబ్బందులు ఉన్న భూముల యజమానులతో మాట్లాడుతున్నాం అన్నారు. పట్టణంలో ఇళ్లలోకి దుకాణాల్లోకి నీళ్ళు పోకుండా చర్యలు తీసుకుంటున్నాం, స్థానికులు సహకరించాలన్నారు. ప్రతి కల్వర్టు దగ్గర మున్సిపల్ సిబ్బందిని పెట్టి వర్షం పడినప్పుడు నీళ్ళు



నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బస్వాపూర్ లో పనులు వేగవంతం చేయాలన్నారు. పందిల్ల బ్రిడ్జి, హుస్నాబాద్ నుండి పోతారం పనులు వేగవంతం చేయాలని ప్రతి రోజు నేను స్వయంగా పర్యవేక్షిస్తున్న అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో అధికారులను పనులు కోఆర్డినేట్ చేసుకోవాలని కోరారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కంటాక్టర్ పై చర్యలు తీసుకుంటాం అన్నారు. లోతట్టు లో ఉన్న ఫ్లాట్ ఓనర్ లు మొరం పోసుకోవాలి నీళ్ళు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల్లో స్ట్రీట్ లైట్ లు వెలిగించుకోవాలన్నారు. తీర్మానం చేసి కనెక్షన్ అప్లై చేసుకొని సెంట్రల్ లైటింగ్ వెలిగించుకోవాలన్నారు. తక్షణ కర్తవ్యం పట్టణంలో నీళ్ళు ఎక్కడ నిల్వ ఉండకుండా కాలువలు క్లియర్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డిఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బంక చందు, చిత్తారి రవీందర్, అక్కు శ్రీనివాస్, చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజు, బూరుగు కృష్ణస్వామి, పున్న లావణ్య సది, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం డైరెక్టర్లు పెరమండ్ల నర్సాగౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్ , పచ్చిమట్ల రాధ , గడిపే రమా, భువనగిరి రజిత , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ పెద్ద శంకరంపేట్ ఇంచార్జ్ ఎంపీడీవోవిట్టల్ రెడ్డి...



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** పెద్ద శంకరంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ గా ఇంచార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న విట్టల్ రెడ్డి ఏసీబీకి 15వేల రూపాయలు తీసుకుంటూ పట్టు పడ్డారు. వివరాలు చేసిన పనికి చెక్కు ఇవ్వమని అడిగినందుకు లంచం అడిగిన పెద్ద శంకరం పేట మండల ఇన్చార్జ్ ఎంపీడీవో విట్టల్ రెడ్డి ని శుక్రవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.. వివరాలు పెద్ద శంకరంపేట పట్టణంలో 2022 23 సంవత్సరంలో గ్రామపంచాయతీ నిధుల నుండి మురికి కాలువలు నిర్మాణానికి రెండు లక్షల 95000 మంజూరు కాగా పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ ఈ పని చేయడానికి ముందుకు వచ్చి పనులు చేపట్టారని తెలిపారు ..ఎందుకుగాను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఒక లక్ష 95 వేల 700 రూపాయలు పనులు జరిగినట్లు ఎంబీ లో నమోదు చేసి చేసి సదరు కాంట్రాక్టర్కు ఇవ్వగా కాంట్రాక్టర్ తాను చేసిన పనికి చెక్కు మంజూరు చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో విట్టల్ రెడ్డి ని కో రగా 20000 రూపాయలు లంచం ఇస్తేనే చెక్కు ఇస్తానని చెప్పడంతో కాంట్రాక్టర్ 15 వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నారు ..ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదులు కాంట్రాక్టర్ పేర్కొన్నారు.. ఈ నెల 20వ తేదీన సదరు కాంట్రాక్టర్ ఏసీబీ ని ఆశ్రయించగా శుక్రవారం ఏసీబీ అధికారులు పేటలోని ఎంపీడీవో కార్యాలయంలో సదరు కాంట్రాక్టర్ 15000 డబ్బు లంచంగా ఇస్తుండగా పట్టుకున్నారు.. ఈ విషయమై ఏసీబీ డిఎస్పి సుదర్శన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సదర్ ఇన్చార్జ్ ఎంపీడీవో డబ్బులు తీసుకుంటుండగా పట్టుకు న్నామని ఎంపీడీవో పై కేసు నమోదు చేసి హైదరాబాదులోని నాంపల్లి ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నామని పేర్కొన్నారు.

## మహిళా ప్రాణం తీసిన అక్రమ సంబంధం

**రామాయంపేట, ప్రజాజ్యోతి, మే 23:** ఈనెల 12 తారీఖున రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులో ఒక వికలాంగురాలు మహిళ శవం లభ్యం కావడంతో తొడిగేళ్ల కు చెందిన భూమలింగం ఇచ్చిన సమాచారం మేరకు రామాయంపేట పోలీసులు 38 సంవత్సరాల మహిళా శవాన్ని పరిశీలించగా హతు రాలిని బండతో మోదీ చంపినట్లు గుర్తించారు ఈ విషయమై రామాయంపేట పోలీసులు దర్యాప్తు చేపట్టి కామారెడ్డి శివాలలో హంతకుడు కొండని రవీందర్ ను అదుపులోనికి తీసుకొని శుక్రవారం విలేకరుల ముందు ప్రవేశపెట్టి రామాయంపేట సిఐ రాజా వెంకట గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హతురాలు బ్యాగరి మైసవ్వ గా గుర్తించారు కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుర్జాల చెందిన నివాసిగా గుర్తించారు ఆమె కొండని రవీందర్ 35 సంవత్సరాలు బేగరి మైసవతో గత ఆరు నెలలుగా స్నేహంగా ఉంటూ ఆమె వికలాంగురాలు కావడంతో సహకారం చేస్తూ ఇద్దరు మధ్య అక్రమ సంబంధం కొనసాగించడం జరిగింది. కానీ నిందితుడు రవీందర్ ఆమెపై ఉన్న ఆమెపై ఉన్న బంగారాన్ని నగలను కబళించాలని పథకం వేసి ఆమెకు మాయ మాటలు చెప్పి ఈనెల 12వ తారీఖున యాదగిరిగుట్టకు వెళ్లాలని తన సొంత కారులో ఆమెను తీసుకువస్తూ రామయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలోని శివారి అడవిలో ఆమెకు మద్యం తాగించి ఆమె మెడలో ఉన్న స్కాఫ్ తోనే ఆమె గొంతును గట్టిగా బిగించి తన కారులో తెచ్చుకున్న మెత్తతో ఆమె ముఖంపై నొక్కిన నొక్కి చావలేదని అనుకోని పక్కనే ఉన్న బండరాయితో ఆమె తల ను పగలగొట్టి హత్య చేశాడు తర్వాత తన తో తెచ్చుకున్న ప్లేయర్ తో ఆమెకున్న నగలను కమ్మలు మాటీలు బంగారాన్ని తీసుకొని తన కారులో వెళ్లిపోయి కామారెడ్డి ప్రాంతంలో నగలు అమ్మడానికి ప్రయత్నిస్తున్న సమయంలో రామాయంపేట పోలీస్ లో భాగంగా నిందితున్ని గుర్తించి అదుపులోనికి తీసుకురావడం జరిగిందని సీఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు.